నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం నవంబర్ 20, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చండూరు

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సీపీఐ(ఎం) చండూరుమండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ కోరారు.మంగళవారం చండూరు మండలకేంద్రంలో మిర్యాలగూడలో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు.రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు,రైతుబీమాపథకాలనుఅమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందుఅనేకహామీలతోఅధికారంలోకి వచ్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చిట్టిమల్లలింగయ్య, కే.నర్సింహ, నారపాక జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభ కరపత్రం విడుదల

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



డిసెంబర్ 2న మిర్యాలగూడలో మహా ప్రజా ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కరపత్రికను నార్కట్‌పల్లి సీపీఐ(ఎం) ఆఫీసులో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ సిపిఐఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభలు డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జరగనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో మహాప్రజాప్రదర్శన, బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి కార్మికులు,కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు,మేధావులు ప్రతి ఒక్కరు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల మాజీ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ కొప్పు శ్రవణ్, బోల్లెద్దు సైదులు, అర్ధం శ్రీనివాస్,మంద గోపాల్, పళ్ళ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2.3.4.తేదీలలో..

మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి**

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే బహిరంగసభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తిప్పర్తిలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో మంగళవారం ఆపార్టీ తిప్పర్తి మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన కొనసాగిస్తాయన్నారు.ప్రజా వ్యతిరేకవిధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు, దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వ పై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు.అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని, సంక్షేమానికి సంబంధించిన నిధులు విడుదల కావడం లేదన్నారు.రైతులు పండించిన వరి, పత్తిని వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని కోరారు.సీపీఐ ద్వారా పత్తిని కొనుగోలు వేగవంతం చేసి పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి,మండల కార్యదర్శి మన్నెం భిక్షం, నాయకులు భీమగాని గణేష్,చెనగోని వెంకన్న,అకిటి లింగయ్య,జంజిరాల సైదులు,పోకల శశిధర్, జంజరాల ఉమా, మంత్రాల మంగమ్మ, మాలి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

'రెండో పీఆర్సీ, నాలుగు డీఏలను ప్రకటించాలి'

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, రెండో పీఆర్సీ, నాలుగు డీఏలను ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు.ఆ కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సత్వర పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం జిల్లా శాఖ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వినతిపత్రాన్ని అదనపు కలెక్టరు జె.శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కరించబడడం లేదని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన తక్షణం పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగినప్పటికీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలలవుతున్నా సమస్యలలో కేవలం నెల మొదటి తేదీకి వేతనాలు, పెన్షన్లు చెల్లించడం తప్ప మరేవి పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను, రెండో పీఆర్సీని జూలై 2023 నుండి 30శాతం ఫిట్‌మెంట్‌తో ప్రకటించాలని కోరారు. ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులను చెల్లించాలని, పెన్షనర్ల సీపీపీ మినహాయింపులను 12 ఏండ్లకు కుదించాలని ఉద్యోగులకు పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ స్కీమ్ కింద అమలు చేయాలని కోరారు.రూ.398తో నియామకమైన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ పెన్షన్ బెనిఫిట్ పొందుటకు వీలుగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని 11వ పి.ఆర్.సి సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు ఒకటి జులై 2018 తదుపరి రిటైర్ అయిన వారందరికీ 20సం.ల సర్వీస్‌కు ఫుల్ పెన్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని గ్రాట్యుటీని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా రూ.20 లక్షలు చెల్లించాలని కోరారు.మెడికల్ అలవెన్స్ రూ.600నుండి రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.కమ్యూనికేషన్ లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ గ్రాట్యూటి కరువుభత్యం ఏరియర్స్, పీఆర్సీ, ఏరియర్స్ ఏవైనా వాయిదాలు కాకుండా ఏకమొత్తంలో నెలలోపే చెల్లించాలన్నారు.వైద్యచికిత్స ఖర్చుల ధరలు ప్రస్తుతకాలానికి అనుగుణంగా సవరించాలని మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను మూడు నెలల్లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు.సీనియర్ సిటిజనులకు ఆర్టీసీ ప్రయాణ టికెట్లలో 50శాతం రాయితీ కల్పించాలని, పెన్షనర్ల కూడా తెలంగాణ పారితోషకం ప్రకటించాలని టాప్రా సంఘానికి గుర్తింపు ఇవ్వాలని కోరారు. టాప్రా పూర్వ రాష్ట్ర కార్యదర్శి కుంభం సత్తిరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలో నున్న పెన్షనర్ల సమస్యలను సానుభూతితో పరిష్కరించాలని కోరారు. పెన్షనర్ల నిరసన ప్రదర్శనకు సంఘీభావం ప్రకటిస్తూ తెలంగాణఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు సంఘీభావం తెలిపి మాట్లాడారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యమన్నారు.పెండింగ్‌లో ఉన్న డిమాండ్స్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్‌రెడ్డి,జిల్లా కోశాధికారి ఎండి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వాడపల్లి రమేష్, జిల్లా కార్యదర్శి గూండాల భిక్షమయ్య, మిర్యాలగూడ డివిజన్ సీనియర్ నాయకులు పి.సత్య నారాయణరావు, పి.రమణారెడ్డి, కేశవులు,నకిరేకల్ ఏరియా నాయకులు చాపలఅంజిరెడ్డి, భృగుమహర్షి, టి.కౌసల్య, కుందూరు వెంకటొరెడ్డి,వై.సత్తయ్య, శేపూరి పరుశరాములు, ముజాహేద్,కృష్ణారావు,బి.వెంకయ్య,పి.కృష్ణయ్య, వి.యాదగిరి, బి.లింగారెడ్డి, బి.నర్సింహారెడ్డి, జె.వీరయ్య, పెన్షనర్లు పాల్గొన్నారు.


మళ్లీ తెర పైకి ప్రయివేటు డిగ్రీ కళాశాల బంద్

- **నేటి నుంచి ప్రయివేట్, డిగ్రీ కళాశాలు బంద్**

ఫీజురీయింబర్స్‌మెంట్ మూడురోజుల్లో ఇస్తామన్నారు.. 30 రోజులు గడిచింది ...

- **ఇక అన్ని పరీక్షల బహిష్కరణ**
- **నిరవధికంగా కళాశాలు బంద్**
- **ఎంజి యూనివర్సిటీ, వీసీ, రిజిస్ట్రార్‌లకు ప్రయివేట్ కళాశాల యాజమాన్యాల వినతి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో మరోసారి ప్రయివేట్ డిగ్రీ కళాశాల బంద్ తెరపైకి వచ్చింది. మరో అడుగు ముందుకేసి సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ప్రయివేట్ కళాశాల యాజమాన్యాలు ప్రకటించాయి.గడిచిన మూడు విద్యాసంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం , ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోఅదే పరిస్థితి యథావిధిగా కొనసాగుతున్న తరుణంలో గత్యంతరం లేని పరిస్థితిలో అక్టోబర్ నెల14 నుంచి 17 వరకు ప్రయివేట్ డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో. రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ డిగ్రీ కళాశాల, ఇతర కళాశాలల యాజమాన్యాలతో ఎడ్యుకేషన్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం మధ్యవర్తులుగా చర్చ జరిగింది చర్చలు జరిపి మూడురోజుల్లో ఫీజురీయింబర్స్‌మెంట్ ఫండ్‌ను విడుదల చేస్తామని కళాశాలలు తెరవాలని కోరడంతో పున ప్రారంభం అయి నెల రోజులపాటు యధావిధిగా కొనసాగాయి. ప్రభుత్వం నుంచి హామీ తప్ప అమల్లో ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో మళ్లీ తెరపైకి ప్రవేట్ డిగ్రీ కళాశాలలు బంద్ కుపిలుపునిచ్చాయి.. నేటి నుంచి నిరవేదికంగా కళాశాలలు మూసివేస్తున్నట్లు ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ప్రకటించాయి.

ఫీజురీయింబర్స్‌మెంట్ మూడురోజుల్లో ఇస్తామన్నారు 30 రోజులు గడిచింది

రాష్ట్రం లోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు దసరా సెలవులుపూర్తి అయినా..కళాశాలలు తెరవలేని పరిస్థితుల నేపథ్యంలో వాటిని తెరవలేమని అభ్యర్థించి, దసరాలోపు ఇవ్వకపోవడం వలన, దసరా తరువాత అక్టోబర్ 14. నుండి కళాశాలలు బంద్ చేయడం జరిగింది.కళాశాలల బందు నాల్గో రోజు అక్టోబర్ 17న న ఎడ్యుకేషన్ సెక్రెకెటరీ బుర్ర వెంకటేశం రాష్ట్ర యాజమాన్య సంఘు ప్రతినిధులను పిలిచి మాట్లాడుతూ.. నేను ముఖ్యమంత్రి మాటగా చెప్తున్నాను ఫీజులు అతి త్వరలో అనగా వారం రోజుల లోపే విడుదల చేపిస్తానని హామీ ఇచ్చి కళాశాలల బందు విరమింప చేశారు. కానీ నెలరోజులు గడుస్తున్నప్పటికి ఆర్ టి ఎఫ్ బకాయిలు విడుదలచేయకపోవడం, యాజమాన్యాల అందరి పరిస్థితి ఇంకా దయనీయం అవడం, మళ్లీ భవన యాజమాన్యాల అద్దె ఒత్తిడి పెరగడం,జీతాలు ఇవ్వని కారణంగా సిబ్బంది సహకరించ పోవడం. అధ్వానస్థితిలో ప్రయివేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఇక అన్ని పరీక్షల బహిష్కరణ .. నిరవధి కంగా కళాశాలు బంద్.

ఉన్నత విద్య పూర్తిగా నిర్లక్ష్యంకు గురి అయినది అనే భావన నిజం కావడం, ఫీజు బకాయిలు గురించి ఎన్ని సార్లు మంత్రులు, అధికార్ల చుట్టూతిరిగినా, ముఖ్యమంత్రి ని ఎన్ని సార్లు కలుద్దాం అని ప్రయత్నించినా కనీసం సమయం కూడాఇవ్వక పోవడం, మంత్రులు, అధికారులు, ముఖ్యమంత్రి విద్యా సంస్థల సమస్యను కనీసం వినే ప్రయత్నంకూడా చేయకపోవడం, ఆర్ టి ఎఫ్ బకాయిలు ఒక్క రుపాయి కూడా విడుదల కాకపోవడంతో 90శాతం కళాశాలలు గత 4,5 నెలలుగా జీతాలు ఇవ్వలేని, భవనాల అద్దె చెల్లించలేని, వడ్డీల భారంతో, కొత్త అప్పులు పుట్టలేని పరిస్థితుల్లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో 61 కళాశాలలు నడపడం భారం అయి వున్నా సుమారు 30 వేల మంది డిగ్రీ , పిజి విద్యార్థులు నష్ట పోకుండా ఇన్ని రోజు లు నెట్టుకువచ్చాము. ఇలాంటి పరిస్థితుల్లో చెల్లించకుంటే సహకరించకపోవడం ఇలా ఎన్నో కారణాల దృష్ట్యా కళాశాలలను నడపలేని అనివార్య పరిస్థితులలోకి యాజమాన్యాలను ప్రభుత్వమే నెట్టి వేసింది.కావున కళాశాలల ఆర్ టి ఎఫ్ బకాయిలు అన్నీ వచ్చిన తర్వాతనే కళాశాలలను తెరవాలని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనర్సిటీ యాజమాన్యాలము అందరం కలిసి నిర్ణయించుకుని తేదీ 20 నవంబర్ నుండి కళాశాలలు నిరవధిక బంద్ చేస్తున్నాము. అలాగే అన్ని సెమిస్టర్ల పరీక్షలను కూడా నిర్వహించలేమని ప్రవేట్ కళాశాల యాజమాన్యాలు ప్రకటించాయి.

ఎంజీయూ వీసీ, రిజిస్ట్రార్‌లకు ప్రయివట్ కళాశాల యాజమాన్యాల వినతి

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయని కారణంగా డిగ్రీ కళాశాలలు అన్ని పరీక్షల బహిష్కరణ, ఈనెల 20 నుంచి కళాశాలల నిరవధిక బంద్ నిమిత్తం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ కు, రిజిస్టర్ అల్వాల రవికు మంగళవారం తెలంగాణ అనుబంధ డిగ్రీ, పీజీ కళాశాలలు మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించాయి. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వెంటనే విడుదల చేయించి కళాశాలల మనుగడ కొనసాగేలా ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రయివేట్ కళాశాల యాజమాన్యం సంఘం అధ్యక్షులు ఎం.నాగేందర్‌రెడ్డి. అసోసియేట్ ప్రెసిడెంట్ బి. శంకరయ్య,ఉపాధ్యక్షులు సీహెచ్.సత్యంగౌడ్, ఎం.వెంకట్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు వి.శంకర్‌జీ, రాజశేఖర్‌రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.హనుమంతుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువలో ఉండాలి

- **ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నవతెలంగాణ-త్రిపురారం




ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని త్రిపురారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి ఎస్‌ఐలను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సీసీ కెమెరా ల ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా పోలీస్ సిబ్బంది వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,హలియ సి.ఐ జనార్ధన్, త్రిపురారం యస్.ఐ ప్రసాద్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ప్రాజెక్టుల పూర్తికి ఇసుక సరఫరాకు అడ్డంకులు వద్దు

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన ఇసుకను ఎలాంటి జాప్యం లేకుండా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశంలో శాలిగౌరారం మండలం, వంగమర్తి ఇసుక రీచ్ నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇసుకను ఇచ్చేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదం తెలిపింది. అంతేకాక దేవరకొండ మండలం ముదిగొండ ఇసుక రీచ్ నుండి డిండి, కిష్టాంపల్లి ఎత్తిపోతల పథకాలకు లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక ను గుర్తించి సరఫరా చేసేందుకు ఆమోదం తెలియజేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇరిగేషన్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, అందువల్ల అధికారులు ఈ విషయమే దృష్టి కేంద్రీకరించి ఇసుక సరఫరాలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా మైన్స్ శాఖ ఏడి జాకబ్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, యాదవ్, ఎలమంద, డిఐఓ వెంకటేశ్వర్లు, టిజిఎం డిసిపిఓ రంగారెడ్డి హాజరయ్యారు.

పీడీఎస్ బియ్యం 'డాన్' పట్టివేత

- **అంతర్రాష్ట్ర పీడీఎస్ బియ్యం రవాణా ముఠా అరెస్ట్**


నవతెలంగాణ-మిర్యాలగూడ

అంతర్రాష్ట్ర పీడీఎస్ బియ్యం రవాణా ముఠాను మంగళవారం వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం స్థానికంగా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు వివరాలను వెల్లడించారు. దాచేపల్లికి చెందిన మందపాటి నర్సింహా రావు, కల్లూరి లింగయ్య, దేవరకొండ ఆమ్మోరయ్య సైదా రావు, సర్దార్ లు ముఠా గా ఏర్పడి కొంత కాలంగా దామరచర్ల మండలంలో రేషన్ బియ్యం తక్కువ ధరకు కొని ఏపీ కి తరలిస్తున్నారని తెలిపారు. గత నెల 24న బండవత్ తండా కి చెందిన సర్దార్ ఇంటి నుంచి మినీ వ్యాన్‌లో పిడిఎస్ బియ్యం లోడ్ చేసి ఆంధ్రకు తరలిస్తుండగా నర్సాపురం క్రాస్ రోడ్డువద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో షేక్ నాగుల్ అనే కూలీకి తీవ్ర గాయలై మృతి చెందాడు. ఈ ఘటన పై విచారిస్తుండగా పీడీఎస్ బియ్యం దందా వెలుగు చూసినట్లు పేర్కొన్నారు. కేసు విచారణ చేయగా అంతరాష్ట్రంగా బియ్యం దందా సాగిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మందపాటి నర్సింహా రావు, కల్లూరి లింగయ్య లతో మరో నిందితుడు తిప్పబత్తుల వెంకట నారాయణను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీ ఐ వీర బాబు ఎస్సై లు హరికృష్ణ, శేఖర్‌లు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పనులు పూర్తి చేయాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేశ్**

నవతెలంగాణ-హాలియా



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పూర్తి చేయాలి అని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మంగళవారం అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని గత ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటుకై నిర్మాణంలో భాగంగా ఒక బేస్మెంట్ వరకు పరిమితమైంది అని హాలియా ఈ చుట్టుపక్కల ప్రాంతాలలో చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాల చెందిన విద్యార్థులు విద్య కోసం దూరప్రాంతాలకు వెళ్లలేక చదువును మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఉందని మరి కొంతమంది, నల్గొండ, హైదరాబాదు అనేక పట్టణాల కేంద్రాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సొంత భవనం లేక అనేక ఇబ్బందులు పడుతూ ఉన్న పరిస్థితి ఉందని అన్నారు ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డిగ్రీ కళాశాల భవన పనులు చొరవ తీసుకొని పూర్తి చేస్తే విద్యార్థులకు సాగర్ ప్రాంతంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి విద్యార్థులకు అందరికీ ఉన్నత విద్య అందే విధంగా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వాల మీద ఉంది తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పూర్తిచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుడిలో పాక వర్షిత్ కుమార్ జోసెఫ్ సాయి మధు కిరణ్ కార్తీక్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేతెపల్లి

కేతెపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన వంగాల మల్సూరు(95) అకాల మరణం చెందాగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పల్సాటి సుధాకర్‌రెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పల్సాటి గోవర్ధన్‌రెడ్డి, కత్తుల వీరయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని ఏపూరు, పేరపల్లి గ్రామాలలో గల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు దివిస్ లేబరేటరీ లిమిటెడ్ వారు సోమవారం డాక్టర్ జయంత్ నేతృత్వంలో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సబియా, అంజయ్య, జి.సులోచన, వైద్య సిబ్బందితో పాటు దివిస్ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ, వి వంశీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా లింగయ్య

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్యను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి మంగళవారం మండల కేంద్రంలో నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమం పథకాన్ని ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తానని అన్నారు . ఎస్సీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరవేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.తమ నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మెగారెడ్డి, జిల్లా,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, బోయపర్తి సంజీవ, మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ప్రగతిపథంలో నడిపిన దార్శనికురాలు

నవతెలంగాణ-పెద్దవూర



విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు, భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ ధీరవనితకు పెద్దవూర మండలం నాయిన వాని కుంటకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి ఘననివాళులు అర్పించారు.

అంతర్జాతీయ ఆన్‌లైన్ ఆర్ట్ కాంటెస్ట్‌లో శాస్త్ర హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ



హైదరాబాద్ కాసుల చిత్ర అకాడమీ ఇటీవల నిర్వహించిన రామాయణం అంశంలో అంతర్జాతీయ ఆన్‌లైన్ ఆర్ట్ కాంటెస్ట్‌లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శాస్త్ర హైస్కూల్ బ్రాంచ్ 1 నుండి 8వ తరగతి చెందిన అక్షిత్, బి.నిఖిల, స్నేహిత, కే.వైష్ణవి (6వ) ఎస్.ఉదయలక్ష్మి (7వ) వై.వైశాలిక, (9వ) వేసిన రామాయణంపై వివిధ ఘట్టాలకు సంబంధించిన చిత్రాలకు ప్రశంసాపత్రాలు లభించాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రామాయణ ఇతివృత్తంపై పూర్తిగా చిత్రాన్ని గీసిన పదో తరగతి విద్యార్థిని సిహెచ్ శృతి, కీర్తనకు బ్రాంజ్ మెడల్ లభించింది.పదిమంది విద్యార్థులు మెరిట్ సాధించారు.ఈ సందర్భంగా శాస్త్ర హైస్కూల్ కరస్పాండెంట్ పాశంశ్రీధర్‌రెడ్డి, స్కూల్ చైర్మెన్ ఎం.చంద్రశేఖర్ విద్యార్థులను అభినందించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజగోపాల్, డ్రాయింగ్ మాస్టర్ ఈ. విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి

- **సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు నిరసన**

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆర్టిసి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టిసి డిపో ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ పరిపాలన కార్మికుల ప్రజాస్వామ్యపు హక్కులను కాల రాశారని కార్మికుల న్యాయమైన ఉద్యమంపై ఉక్కు పాదం మోపారని విమర్శించారు. అయితే నిరంకుశ కెసిఆర్ పాలన అంతమై కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల హక్కులు కాపాడబడతాయని అనుకునప్పటికిని గత టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు .నిరంకుశ పాలనాతో నియంతలా వ్యవహారించే పాలకుడైనా ఎవ్వరైనా ఓటమి నీ మూటకట్టుకోనీ తిరుగడమేనన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్నా ప్రజా పాలన విజయోత్సవ సభలకు అర్థం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలి, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి,బస్సుల సంఖ్యను పెంచాలని, పిఎఫ్, ఎస్సర్బీస్, ఎస్‌బి ట్రస్ట్‌లకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ రావు, దైద దేవయ్య, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి వినయ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి పగిళ్ళ కృష్ణయ్య, కార్యదర్శి రాములు, వెంకన్న, బెంకటేశ్వర్లు, విజయలక్ష్మీ కోడిరెక్క మల్లయ్య, బొంగరాల వెంకటయ్య, జెన్నయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఎస్సై కృష్ణారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మునగాల కృష్ణారెడ్డిని మంగళవారం మండలానికి చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, వర్కాల యాదయ్య, వడ్డే సైదులు, లపంగి కృష్ణ, సిరిపంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బావిలో పడి మహిళ మృతి



నవతెలంగాణ-చివ్వెంల

పొలంలో వరి కొయ్యకాళ్ళు కాలబెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని ఐలాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసునోజు లావణ్య వరి కొయ్యకాళ్లను తగలబెట్టడానికి తన భర్త బాలకృష్ణతో కలిసి బావి దగ్గరకు వెళ్లి కొయ్యకాళ్లకు నిప్పు పెట్టే క్రమంలో చుట్టూ పొగ కమ్ముకుపోవడంతో బావిని గమనించక కాలుజారి బావిలో పడింది. కొంత దూరంలో ఉన్న భర్త బాలకృష్ణ గమనించి స్థానికులని పిలవగా వారి సహాయంతో బయటికి తీశారు. ఆసుపత్రికి తీసుకెళ్దామనే సమయంలో ఆమె చనిపోయారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉండడం, లావణ్య అకాల మరణంతో ఐలాపురంలో విషాదచాయలు కమ్ముకున్నాయి. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు వెల్లడించారు.

డబుల్ బెడ్రూంలు పేదలకు ఇవ్వకపోవడం బాధాకరం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

గత ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలకు పూర్తి చేసి ఇవ్వకపోవడం బాధాకరమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మంగళవారం నిర్మానుష్యంగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఈ నెల 29న బహిరంగ సభ, 30, డిసెంబర్ 1న ప్రతినిధుల మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యుడు యల్లంశెట్టి వీరస్వామి, ఇండ్ల కోసం ఎదరుచూస్తున్న పేదలు, లక్ష్మమ్మ, ఎంకమ్మ, సైదమ్మ, లక్ష్మమ్మ, ప్రవీణ్, ఎలక రాజు, కొండలు, రమేష్, కనకయ్య, చంద్రయ్య, మట్టయ్య, వెంకటయ్య, నాగయ్య, గోపి, మోహన్, గురవయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి ఎర్ర జెండానే దిక్సూచి

- దేశ భవిష్యత్‌ను మార్చేది సోషలిజమే
- దోపిడీ, పీడన ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయం
- కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ మానవాళికి విముక్తిమార్గం చూయించింది కమ్యూనిజమే అని, రానున్న కాలం కమ్యూనిస్టులదేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అని ఆమె పేర్కొన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల శ్రీలంక దేశంలో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు దేశ అధ్యక్ష పదవితో పాటు ప్రధానమంత్రి పదవిని సైతం గెలుచుకున్నారన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో మూడు శాతంగా ఉన్న ఓట్లు ఈసారి జరిగిన ఎన్నికల్లో 47శాతం ఓట్లు కమ్యూనిస్టు పార్టీకి వచ్చాయని పేర్కొన్నారు. శ్రీలంక స్ఫూర్తితో మనదేశంలో కూడా కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన రాష్ట్ర ప్రజలు ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి11 నెలలు నడుస్తున్నా హామీల అమలులో విఫలమైందన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కావాలని పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇండ్లు, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటివి ఈ 11 నెలల కాలంలో రేవంత్ ప్రభుత్వం అమలు చేసిన పాపాన పోలేదన్నారు. తక్షణమే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నవంబర్ 29, 30, డిసెంబర్ ఒకటి తేదీలలో జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) తృతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల సందర్భంగా సాయంత్రం మూడు గంటలకు కుడ కుడా రోడ్డు లో బాలాజీ రైస్ మిల్ దగ్గర నుండి రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రారంభం అవుతుందన్నారు. ఈ మహాసభల విజయవంతానికి జిల్లా ప్రజానీకం హార్దికంగా, ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న, జిల్లా పల్లి నరసింహారావు,ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి పులుసు సత్యం, చిన్నపంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక ఆదాయం



- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-చివ్వెంల

ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు నిపుణులు అందించే సూచనలు సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం దూరాజ్ పల్లి శివారులోని బ్రాహ్మణ సదన్‌లో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ, ఉద్యాన శాఖ ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఆయిల్ పామ్‌కు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, ఈ ప్రాంత రైతులు నీటి వసతి ఉంటే వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలు సాగుచేయాలని కోరారు. ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేసినట్టు అయితే మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం ఆయిల్ పామ్ గెలల ధర బాగా పెరిగాయని ఇప్పుడు ఈ పంట సాగుచేసే విధంగా రైతులను చైతన్య వంతులను చేయవలసిన బాధ్యత వ్యవసాయ అనుబంధం శాఖ లపైన్ ఉండన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, అగ్రోనామిస్ట్ సుబ్బారావు ,పతంజలి డి జి ఎం బి యాదగిరి, ఉద్యాన అధికారులు మహేష్, కట్ట స్వాతి, ప్రమిత, ప్రదీపిత్తి, పతంజలి మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫిల్డ్ ఆఫీసర్లు వెంకట్, సాయి, అశోక్, రవి కుమార్, సిబ్బంది రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, భద్రాచలం, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు. సదస్సు వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం బాగుండడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్టును ఎస్పి సన్ ప్రీత్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ నిత్యం విధుల నిర్వహణలో వత్తిడి అధిగమించడానికి సమయం దొరికితే ఆటలపై దృష్టి పెట్టాలని కోరారు, టెన్నిస్ కోర్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడా కోర్ట్ తయారు చేయడంలో బాగా పని చేసి సమన్వయం చేసిన పోలీసు సిబ్బందికి కలక్టర్, ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు,ఏ.ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ రవి, ఏఆర్ డిఎస్పీ నరసింహ చారి, సిఐ సురేందర్ రెడ్డి, అర్ఐ నారాయణ రాజు, ఆర్ యస్సై, యస్సైలు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-నూతనకల్

హనుమకొండ జిల్లా ఆర్ట్స్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సభకు మండల కేంద్రం నుండి బుధవారం మహిళలు భారీ సంఖ్యలో బయలుదేరిన బస్‌కు స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు తీగల గిరిధర్ రెడ్డి ,కట్ట మల్లారెడ్డి ,కళ్లెం కృష్ణారెడ్డి, చిర కంటి చంద్రారెడ్డి ఐకెపి సీసీలు ముత్తయ్య సరస్వతి మహిళలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి


నవతెలంగాణ-నూతనకల్



భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి కళ్లెం కృష్ణారెడ్డి మండల నాయకులు సురకంటి చంద్రారెడ్డి దరిపెల్లి వీరన్న బొడ్డుపెల్లి అంజయ్య, కేశవచారి, శ్రీకాంత్, సిద్ధార్థ్ పాల్గొన్నారు

మిర్యాలవాసి నగేశ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము నగేష్‌కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందినట్లు బుధవారం తెలిపారు. తాను మిర్యాలలో పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో సూర్యాపేటలో, శ్రీ వాసవి జూనియర్ కాలేజీలో ఇంటర్, పూజిత డిగ్రీ కాలేజీ లో డిగ్రీ పూర్తి చేసి ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, పాండిచెర్రీ సెంట్రల్ యూనివర్సిటీ నందు పూర్తిచేసినట్లు తెలిపారు. 2017-18లో మహాత్మ గాంధీ యూనివర్సిటీలో బీఈడీ సెంట్రల్ యూనివర్సిటీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నలాజి యందు డా. బివి.సుబ్బా రెడ్డి, డా.రితేష్ సింగ్, పర్యవేక్షణలో పనిచేసానని అన్నారు. ఫ్లోరో-ఆగ్రోకెమికల్స్ డిపార్ట్‌మెంట్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ 2024న పిహెచ్‌డి డిగ్రీ కోసం తన వైవా-వోస్ పరీక్షను విజయవంతంగా పూర్తిచేశానన్నారు.

ఆర్టీసీలో పనిభారాలు తగ్గించాలి

- వేధింపులు అపాలి: సీఐటీయూ



నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు కార్మిక యూనియన్ కార్యకలాపాలాలకు అనుమతించాలని, కిలోమీటర్లు పెంపు, వేధింపులు ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వం, యాజామాన్యం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక డిపో గేటు ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల్లో గెలిస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫేస్టో పొందుపరచిందని, ఏడాది పూర్తి అవుతున్నా సమస్యలు పరిష్కారం చేయలేదని విమర్శించారు. అదేవిధంగా కొత్త సమస్యలు రోజురోజుకు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. చట్ట విరుద్ధంగా రన్నింగ్ టైమ్ తగ్గించటం, రెస్టు టైమ్ పెంచటం వలన కార్మికులకు పని గంటల నియంత్రణ లేకపోవటం వలన కార్మికులు శారీరక, మానసిక అందోళనలకు చెంది అనారోగ్యా లకు గురవుతున్నారని తెలిపారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి మాట్లాడుతూ మహిళా కండక్టర్ లకు డ్యూటీ చార్ట్ లో సింగిల్ క్రూ వేయటం వలన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుటుంబ బాగోగులు, ఇంటి పనులు వలన నేటికీ మహిళలు సమాజంలో స్వేచ్ఛగా ఉండలేని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికుల, ఉద్యోగుల యెడల వివక్షత కొనసాగుతున్నదని దాని వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, డిపో అధ్యక్షులు గుండు రమేష్, నాయకులు శ్రీనివాస్, వీరాస్వామి, ప్రసాద్, మల్లయ్య, నాగార్జున,రసూల్ పాల్గొన్నారు.

ఇద్దరు రేషన్ డీలర్లపై కేసు నమోదు



నవతెలంగాణ-చిలుకూరు

రేషన్ షాప్ యజమాని ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వఉంచడం పట్ల ఇద్దరు రేషన్ డీలర్లపై కేసు నమోదైన ఘటన మంగళవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్ళగా బేతవోల్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్లు ఓరుగంటి లక్ష్మీ నరసింహరావు గజ్జి సువర్ణలు రేషన్ షాపులకు వచ్చే లబ్ధిదారుల వద్దనుండి అక్రమంగా రేషన్ బియ్యంను కొనుగోలు చేసి రేషన్ షాప్ ఇంట్లో వేరేగదిలో నిల్వ ఉంచారు. విశ్వాసనీయ సమాచారం మేరకు చిలుకూరు పోలీసులు తనిఖీలు నిర్వహించి రేషన్ బియ్యంను పట్టుకున్నారు. వీరు సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడంతో కోదాడ సివిల్ సప్లై అధికారి ఆర్ఐ కృష్ణ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి ఓరుగంటి లక్ష్మీనరసింహరావు ఇంట్లో 60 బస్తాల్లో 30 క్వింటాల రేషన్ బియ్యం గజ్జి సువర్ణ ఇంట్లో 32 బస్తాల్లో 16 క్వింటాల రేషన్ బియ్యం దొరికినట్లుగా తెలిపారు. దొరికిన బియ్యాన్ని గ్రామంలో మరో డీలర్‌కు అప్పగించినట్లుగా తెలిపారు. ఇద్దరు రేషన్ డీలర్లపై సివిల్ సప్లై అధికారి ఆర్ఐ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు చిలుకూరు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం



- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరింతగా నిధులను కేటాయించి సహకారం అందిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక జిల్లా గ్రంథాలయంలో ప్రముఖ సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన నిర్వహించిన కవి సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కవి సమ్మేళనాలు నిర్వహించడం, కవులను సన్మానించడం సాంప్రదాయంగా వస్తున్నదని చెప్పారు. కవిసమ్మేళనానికి నిర్వాహకులుగా ప్రముఖ కవులు శీల అవిలేను జి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. జిల్లాలోని అన్ని మూలల నుండి అనేక మంది కవులు ఈ కార్యక్రమానికి హాజరై వారి కవితల్ని కవిత గానం చేసి శ్రోతలను అలరింపజేశారు. అనంతరం కవిత గానం చేసిన కవులు అందరినీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్, గ్రంథాలయ అధికారి శ్యాంసుందర్ రెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు ఎస్ సి రోజా, కె.శ్రీనివాస్, డాక్టర్ బంటు కృష్ణ, గడ్డం కృష్ణారెడ్డి, కృష్ణమాచార్యులు,కోడిరెక్క విజయ్ కమార్, డాక్టర్ సైదులు, ఏబెల్ శశి, హమీద్ ఖాన్, అలీముద్దీన్, జానకి రాములు, శ్రీనివాస చారి, వీరాచారి, ఉపేంద్ర చారి, నరసయ్య,జానయ్య, సహాయ గ్రంథ పాలకులు వడ్డే శ్యాంసుందర్ రెడ్డి, గ్రంథా పాలకులు విజయభాస్కర్, సైదా, వెంకట్, నిర్మల లక్ష్మి, శ్రీనివాస్, రంగారావు పాల్గొన్నారు.

రోడ్డు దుమ్ముతో ప్రజల ఇబ్బందులు

- ఒక్క రోజుతోనే సరిపెట్టిన గుత్తేదారు
- ట్యాంకర్‌తో నీరు చల్లించాలంటున్న ప్రజలు

నవతెలంగాణ-మునగాల

గణపవరం రోడ్డు మీద దుమ్ము లేవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము లేస్తున్న గణపవరం రోడ్డు మీద గుత్తేదారు ఒక్క రోజే నీరు కొట్టించి చేతులు దులుపు కునున్నారు. గత కొంత కాలంగా రోడ్డుపై విపరీతంగా దుమ్ము లేవటంతో స్థానికులు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు దృష్టికి తెచ్చారు. స్పందించిన తహసీల్దార్ వెంటనే గుత్తేదారుతో మాట్లాడి ట్యాంకర్ ద్వారా నీటిని చెల్లించే విధంగా చర్యలు చేపట్టారు. ఒక్క రోజు మాత్రమే ట్యాంకర్‌తో నీటిని చల్లించి మరు నాడు ముఖం చాటేశాడు. దీంతో యథావిధిగా రోడ్డు మీద దుమ్ము లేస్తుంది. ఈ రోడ్డుకు గత కొంత కాలంగా విస్తరణ పనులు జరుగుతున్నాయి. నిత్యం రోడ్డుపై పలు మార్లు టిప్పర్లతో మట్టి తోలటంతో దుమ్ము కమ్ముకుంటుంది. దీంతో మండల కేంద్రంలోని ప్రజలు, బాటసారులు, ప్రయాణీకులు పలుశాఖల అధికారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు వెంటనే ఆదర్శ పాఠశాల. కస్తుర్బా గాంధీ పాఠశాల మండల పరిషత్ కార్యాలయ. రైతు వేదిక.పశు వైద్యశాల కు వెళ్ళే ఉద్యోగులు దుమ్ముతో తిప్పలు పడుతున్నారు. దీర్ఘకాలికంగా దుమ్మును పీల్చితే శ్వాసకోశకు సంబంధిత వ్యాదులు సోకే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. దుమ్ము కారణంగా తాము ఇళ్ళలో కూడా వుండలేక పోతున్నామని పలువురు ఇంటి యజ మానవులు తెలు పుతున్నారు. ప్రతి నిత్యం ట్యాంకర్ ద్వారా నీటిని చల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు దేవరం వెంకట రెడ్డి డిమాండ్ చేశారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

- సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై బాలునాయక్



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రతి ఒక్కరూ డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై బాలునాయక్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బాలెంల గురుకుల డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, మాదకద్రవ్యాలపై పోలీసు కళాభృందంతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సీఐ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని తెలిపారు. రూరల్ ఎస్సై బాలు నాయక్ గారు మాట్లాడుతూ.. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు బాలెంలా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ నీల, షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, భరోసా సిబ్బంది మౌనిక,శృతి,పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వేణు, కానిస్టేబుల్ శోభన్ బాబు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున, గురులింగం, చారి పాల్గొన్నారు.

కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మునగాల

విత్తన కోనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ పెస్టి సైడ్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు కోనుగోలు చేసిన వెంటనే బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన సంచులపై విత్తనరకం లాట్ నెంబర్ చూసుకోవాలన్నారు. గడువు తేది, సరైన ప్యాకింగ్, సీలు, లేబుల్, ధృవీకరణ పత్రం వున్న చోటనే విత్తనాలు కొనాలన్నారు. పంటకోత కొచ్చే వరకు బిల్లులు జాగ్రత్తగా వుంచుకోవాలన్నారు.75 శాతం మేరకే విత్తనాలు మొలక వస్తే అవి వాపస్ ఇచ్చి వేరే విత్త నాలు తెచ్చుకోవాలన్నారు. నాటిన తర్వాత పంటలో ఎదైనా లోపం వేస్తే వ్యవసాయ అధికారుల కు చూపించాలని చెప్పారు. లైసెన్సు కలిన డీలర్లు వద్దనే విత్తనాల కోనుగోలు చేయాలని తెలిపారు.



హనుమకొండకు తరలిన మహిళలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలో మంగళవారం హనుమకొండ జిల్లా ఆర్ట్స్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా మహిళలు సభకు వెళుతున్న తరుణంలో బస్సులకు ఎమ్మెల్యే మందుల సామేలు జెండా ఊపి వారి ప్రయాణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ మీడియా ఇన్చార్జి లక్ష్మయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

'హరికిషన్ ఆశయ సాధనకు కృషి'



నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రజాసమస్యలపై తన కలంతో నిరంతరం అక్షర పోరాటం చేసి అనేకమంది బాసటగా నిలబడి, విప్లవాత్మక భావాలతో ప్రయాణం కొనసాగించిన నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ చిల్లంచర్ల హరికిషన్ మనమధ్య లేకపోవడం బాధాకరమని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండల కేంద్రంలో మంగళవారం హరికిషన్ సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జర్నలిస్టు మిత్రులు, చెరుకుపల్లి శ్రీకాంత్, కె వాసు, లావుడియా రమేష్, పగడల వాసు, నెలమరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

డీపీఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనంతారం, నాగులపహాడ్ గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేసి పంచాయతీ రికార్డులను రికార్డులను పరిశీలించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన పథకం కింద నిర్మాణం చేసిన అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. అనంతారం గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రాజు, పంచాయతీ కార్యదర్శులు సోమయ్య, దివ్యభారతి, క్షేత్ర సహాయకులు భేగం, ఆశ కార్యకర్తలు సబిత, జహంగీర్ బేగం, సిబ్బంది వెంకన్న, పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Shaik Shakera Begum, W/o. Saleem Pasha, R/o. Kudakuda** proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., Suryapet Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Plot No.5 (Middle Part) to an extent of 121 Sq. Yards equivalent to 101.17 Sq.Meters in Sy.No. 396 Ee and 306 Vu of Kudakuda Revenue Village of Chivemla Mandal, situated at Kudakuda Grampanchayat, now within the limits of Suryapet Municipality, Suryapet Dist (T.S.) bounded by :-
North : Plot No.5 (North Part) of Md. Saber Pasha
South : Plot No.5 (South Part)
East : Canal (Kaluva)
West : 30 Feet Road

M.ESHWAR KUMAR
Advocate
H.No. 3-1-72, M.R.O. Office Road, SURYAPET-508 213, Suryapet Dist (T.S.)
Cell No. 98481-98660.

వరికొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సందర్శించారు. రైతులతో మాట్లాడి వడ్లు సరిగా తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకోవాలని సూచించారు.అలానే మండలంలోని రైతు వేదికను సందర్శించి వ్యవసాయ అధికారులకు, రైతులకు సాగు పంటలపై అవగాహన కల్పించారు.సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మండలం లోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు.వీరితో పాటు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

హజరత్ సొంటే పీర్ దర్గాగంధం ఊరేగింపు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని హజరత్ సొంటే పీర్,రహమతుల్లా అలై దర్గా గంధం,ఊరేగింపు,దర్గా ముతవల్లి ఇబ్రహీం,బియా బాని ఇంటి నుండి భక్తుల నడుమ,భక్తి శ్రద్ధలతో, ప్రారంభమై,కల్మ నాతే షరీఫ్ పఠిస్తు హైదరాబాద్,చౌరస్తా వద్ద ఉన్న దర్గా వరకు చేరుకుంది.అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి ఇబ్రహీం బియబాని, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. గ్రంథాలయం చైర్మెన్ ఎండీ అవైస్ చిస్తీ,అయ్యూబ్ బియాబాని మౌలానా షోయేబుర్రహ్మాన్ మౌలానా దస్తగిర్ వక్ఫ్ ప్రొటెక్షన్,కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్అహ్మద్, ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్ పాల్గొన్నారు.



సహకార మహోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

శ్రీమాత్మ గాంధీ తాపీలేబర్ సహకార సంఘం లిమిటెడ్ కాంట్రాక్ట్ భువనగిరి సంఘం సభ్యులంతా కలిసి సహకార మహోత్సవాల జెండాను ఆవిష్కరించారు.సంఘం గౌరవఅధ్యక్షులు నాయినికృష్ణమూర్తి,సంఘం అధ్యక్షులు బర్రె నగేష్, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి దాసు, కార్యవర్గ సభ్యులు కొమగల కృష్ణ, వల్లప్ కృష్ణ, వెల్సర్తి వెంకటయ్య, బొడ్డు రవీందర్, సంఘం సభ్యులు ప్రభాకర్‌కుమార్, బండారు నరేష్, పల్లెపాట నర్సింహ, కుచ్చుల స్వామి, జిన్నా నర్సింహ, తన్నీరు సురేష్, తన్ని రాంబాబు, రాజు, గోపి, శ్రీను పాల్గొన్నారు.

అమ్మంబల్ సుబ్బారావు 119వ జయంతి

నవతెలంగాణ-భువనగిరి

కెనరా బ్యాంక్ వ్యవస్థాపక చైర్మెన్ అమ్మంబల్ సుబ్బారావుపై , 119 వ జయంతి వేడుకలు భువనగిరి కెనరాబ్యాంకు శాఖలో మంగళవారం నిర్వహించారు.లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ నితిన్‌రాజ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఖాతాదారులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు, శివరాజ్, జ్యోతి ప్రకాష్ ,మౌనిక, సిబ్బంది వంశీ,రాజేందర్, నగేష్, నవీన్, ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ కార్యాలయం వద్ద మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఎజాజ్,నీలం పద్మ ముదిగొండ శ్రీకాంత్, ఎంఎస్.విజయ్‌కుమార్, నీలం వెంకటస్వామి, ఎగ్గిడి శ్రీశైలం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, సుక్క రామస్వామి,అంగిడి అంజనేయులు, మన్నే సంతోష్, దూడల రాజశేఖర్, ఆలేటి పాండు,ఎండి. గౌస్, ఐల లత పాల్గొన్నారు.

మోత్కూర్ : మున్సిపాలిటీకేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రాపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాలసత్యనారాయణ, సింగిల్‌విండో చైర్మెన్ పేలంపూడి వెంకటేశ్వర్లుచౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందులసురేష్, కారుపోతులవెంకన్న,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మనర్సింహ,యండి.సమీర్, బండారు వెంకట్‌రెడ్డి,పట్వారి అంజయ్య, మెంటనగేశ్,కోమటి జనార్దన్,అన్నెపు నర్సింహ, కూరెళ్ళశ్రీరాములు,బందెలరవి,రాంపాక పరుశరాములు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల మల్లయ్య మృతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని దుబ్బాక గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మేకల భద్రమ్మ భర్త మేకల మల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మేకల మల్లయ్య భౌతికతయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల నర్సింహ, మాజీ ఎంపీటీసీ మాడూరి జ్యోతి రాంచదర్‌రావు, మాజీ సర్పంచులు గుండాల నర్సింహ,ఇట్టే ఇంద్రారెడ్డి, నాయకులు గుండాల సతీష్, బాలు, కిరణ్, శాంతి, చంద్రశేఖర్, శాంతి, శ్రీను, కృష్ణ గోవర్ధన్, స్వామి, నరేష్, శ్రీను, విరస్వామి, తానేష ఉన్నారు.



ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి శివారులో గల శ్రీ రేణుకఎల్లమ్మ తల్లి దేవాలయంలో శ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణం మంగళవారం ఆలయ కమిటీ చైర్మెన్ మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్‌యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు ర్యాకల రమేష్‌యాదవ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్‌యాదవ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్ వేతనాలు ఉన్నా పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు మంగళవారం పోచంపల్లిలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. విద్యార్థులకు వంట చేసేందుకు కూరగాయలు, వంటకు సరిపోయే సామాను దుకాణంలో ఉద్దెరకు తీసుకువచ్చి విద్యార్థులకు వంట చేసి పెడుతుంటే ప్రభుత్వం కనీసం కార్మికులు ఖర్చుపెట్టిన వంట డబ్బులను కూడా ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ వేతనాలను చెల్లించకుంటే ఈనెల 25న ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మండల వ్యాప్తంగా పాఠశాలలో వంట చేయబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు వెంకటమ్మ, అంజమ్మ, కవిత, లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



ల్యాబ్ టెక్నీషియన్ సస్పెండ్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి టౌన్‌లోని జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది యూనస్‌అలీని సస్పెండ్ చేశామని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు బ్లడ్ శాంపిల్ టెస్టులు చేయకుండా, ప్రయివేట్ ఆస్పత్రిలో చేయించుకోమని చెప్పడం, రోగులపట్ల బాధ్యతతో వ్యవహరించనందుకు సస్పెండ్ చేశామన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం ఆ పట్టణ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో స్థానిక బంజారాహిల్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ టీడీపీ అడహక్ కమిటీ కన్వీనర్ కుందారపు కృష్ణాచారి పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో భువనగిరిని సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూసరి చంద్రశేఖర్‌గౌడ్,నాయిని విద్యాసాగర్, మాటూరిశ్రీనివాస్, అరేపల్లి రాము, మాటూరిఅంజనేయులు, సిరికొండ సైదులు,ఇటుకలస్వామి,మండలనాయకులు ఎర్రబోయిన రమేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణం నిర్వహించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం యాదగిరిగుట్ట బస్ డిపో ముందు ఆర్టీసీ కార్మికులపై వేధింపులను అరికట్టాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపుసంఘం ఎన్నికలు నిర్వహించాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి బీఆర్ఎస్ సంఘాలపై ఆంక్షలు విధించిందని అధికారంలోకి రాగానే ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీ ఇచ్చి 11 నెలలు పూర్తి అయినా ఇంతవరకు అ హామీ అమలు చేయలేదని విమర్శించారు.సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కార్మికసంఘాలు ఏర్పాటు చేసుకోవడం పాలకుల భిక్ష కాదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ హక్కు అని తెలియజేశారు.భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపట్టిన పాలకులు ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్రహక్కులను కాలరాయడం చాలా దుర్మార్గమని విమర్శించారు.ఇప్పటికైనా ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు నిర్వహించి ప్రజాతంత్ర హక్కులను కాపాడని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, సబ్బూరు సత్యనారాయణ, బోడభాగ్య, మాయకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, ప్రీమియర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చుక్క రమేష్, మాజీ జనరల్ సెక్రెటరీ పుప్పాలగణేష్, హమాలీ యూనియన్ అధ్యక్షులు చుక్కలకృష్ణ, నాయకులు వెంకటయ్య, వెంకటేష్,నగేష్,అన్నపూర్ణ, శ్రీనివాస్‌రెడ్డి,శ్రీశైలం,అనిల్, తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఎరువులధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలరాజుగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎరువుల ధరలను అడ్డగోలుగా పెంచి, రైతులపై మోయలేని భారాలు పెట్టి నడ్డి విరుస్తుందన్నారు. రైతులు వ్యవసాయాన్ని మానుకుని ,కూలీలుగా మారే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు.వెంటనే పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని, లేనిపక్షంలో రైతులందరినీ పెద్దఎత్తున సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో డీఏపీ బస్తా రూ.1350 ఉండగా ఇప్పుడు రూ.1650కి పెరిగిందని, 20:20కి రూ.150 పెరిగిందని చెప్పారు. ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నింటిపై దాదాపు వంద రూపాయలకు పైగా ధరలను పెంచి రైతులను నట్టేటా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం అవుతున్న వారిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయలేక విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శ వర్గ సభ్యులు జూకంటిపౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, సంఘీరాజు, మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి, కేతావత్ లక్ష్మి, అందె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల కళాయాత్ర ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 2024లో భాగంగా ఈ నెల19 నుండి డిసెంబర్ -7 వరకు ప్రజాపాలన కళాయాత్ర కొనసాగించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజాపాలన కళాయాత్ర ప్రచారవాహనాన్ని ఆయన జెండాఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రజాపాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేశారన్నారు.ప్రజావిజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మిఇందిరా మహిళాశక్తి, గృహజ్యోతి, రైతు రుణమాఫీ(భరోసా), ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,స్కిల్ యూనివర్సిటీ , రెసిడెన్షియల్ స్కూల్స్, స్వయం సహాయక సంఘాలపై ప్రచారం చేయనున్నారన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు టీం లుగా ఏర్పడి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం, గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక కళాకారులచేత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి యూ.అరుంధతి, అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం పూలేఅంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో లగచర్ల గిరిజన రైతులు, యువకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే జైలు నుండి విడుదల చేయాలని కోరుతూ,కొడంగల్ ఫార్మా కంపెనీకి భూ సేకరణ నిలిపివేయాలని లంబాడీ హుక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజునాయక్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్,పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగశివలింగం, శక్తి మిషన్ కర్తల శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజునాయక్, బీజేపీ తుర్కపల్లి మండల అధ్యక్షులు శత్రునాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రజాసంఘాల నాయకులతో నిజనిర్ధారణ కమిటీ వేసి లగచర్ల గ్రామాల్లో తీసుకెళ్లి వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కోరారు.గిరిజనులపై దాడికి పాల్పడ్డ అధికారులపై చర్య తీసుకొని ఆ జైలులో వేసిన గిరిజన రైతులను, యువకులను తక్షణమే విడుదల చేయాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రభాన్‌నాయక్, కన్వీనర్ రాములునాయక్ ,జిల్లా ఇన్‌చార్జి భాస్కర్‌నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌నాయక్,భువనగిరి పట్టణ అధ్యక్షులు మోహన్‌నాయక్ పాల్గొన్నారు.



జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

యువజన సంఘాల సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భువనగిరి వాసులకు సుపరిచితుడైన జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయన అభిమానులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిట్ట బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలతో పాటు వంటకాలను ప్రపంచానికి చూపించిన ఘనత జిట్టా బాలకృష్ణారెడ్డిదేనన్నారు.



గుట్ట నల్లచెర్వులో ప్రభుత్వ విప్ పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి నల్లచెరువులో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని దాతర్‌పల్లి వద్ద సొంత నిధులతో డీపీని ఏర్పాటు చేయడం ద్వారా యాదగిరిగుట్ట మండలం నల్లచెరువు,తోపుగాని చెరువు,గండి చెరువులు నిండి అలుగు పారుతుండడంతో నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో పెద్దమోరి పూర్తి స్థాయిలో మురికిగా ఉండడంతో ఇప్పుడు వచ్చిన ఈ నీటితో పెద్దమోరిలో ఉన్న మురికి పూర్తిగా కొట్టుకపోవడంతో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి,దోమలు లేని ప్రదేశంగా మారనుంది.ఈ సందర్భంగా పట్టణంలోని పలుకాలనీల వద్ద డ్రయినేజీని పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, కమిషనర్ అజయ్‌కుమార్, కౌన్సిలర్లు, గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్,ముక్కర్ల మల్లేష్, బిట్టు సరోజ హరీష్, కో ఆప్షన్ సభ్యులు పేరబోయినపెంటయ్య కాంగ్రెస్ నాయకులు చీర శ్రీశైలం బండారపు భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇంటిపై ఎర్రజెండా ఎగరాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రతిఇంటిపై ఎర్రజెండా ఎగరాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సర్కంటి శ్రీనివాసరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి కోరారు.మంగళవారం మండలంలోని శేరిగూడెం గ్రామంలో కర్తల భిక్షం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో డిసెంబర్ 15,16,17వ తేదీలలో జరిగే జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభలను జయప్రదం చేసేందుకు ఈనెల 15 నుంచి డిసెంబర్ 4 వరకు జరిగే ఇంటింటికి సిపిఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అనంతరం శేరిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు.పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు,పార్టీ సభ్యులు ఇంటిపై జెండా కట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్‌చారి,బద్దం మల్లారెడ్డి, ఆకుల మల్లారెడ్డి,కర్తాల సత్తయ్య,ముడుపు రాఘవరెడ్డి,బండారు మల్లారెడ్డి,సుక్కంటి సత్తిరెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,ఎలిమినేటి బసవరెడ్డి, ఎలిమినేటినర్సిరెడ్డి,దోనూరు నారాయణరెడ్డి,సింగం నర్సింహ, రాచకొండ రాములు, వర్ధ యాదయ్య,మెరుగు మల్లేశం,బద్దం నర్సిరెడ్డి పాల్గొన్నారు.



బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

కేర్చిపల్లి గ్రామం నుండి కదిరేనిగూడెం వరకు, కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్డును నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటి సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్ల వెంట ప్రయాణం చేసే అనేకమంది ప్రజలు రైతులు వర్షం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేకసార్లు బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఈ రెండు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్లను మంజూరు చేయాలన్నారు. అర్హత కలిగి పెన్షన్ రాని వృద్ధులందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని, రేషన్‌కార్డు లేని వారికి రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు. రైతు బీమాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కలుకూరి ముత్యాలు, శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, కందగట్లసాయిరెడ్డి, కందాడి శ్రీనివాస్‌రెడ్డి, లోడే మల్లేశం, దయ్యాల సత్యరాములు, కల్కూరి రామచందర్, చిన్న సత్యరాములు పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్ బోర్డ్ నూతన కార్యదర్శిగా కృష్ణఆదిత్య

- సన్మానించిన ప్రయివేట్ జూనియర్ కళాశాలలు

నవతెలంగాణ-భువనగిరి

ఇంటర్మీడియట్ బోర్డు నూతన కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య బాధ్యతలు స్వీకరించారు.ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలేసి శాలువాతో సత్కరించి సాధారణంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ గౌరీ సతీష్ , రాష్ట్ర అధికార ప్రతినిధి సింగనబోయిన మల్లేశం, యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ శంకర్, శ్రీ వాగ్దేవిజూనియర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని దుబ్బాక గ్రామంలో మాజీ ఎంపీటీసీ మేకల భద్రమ్మ భర్త మేకల మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో ఆయన భౌతిక గాయాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి, పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించినవారిలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోషబోయిన మల్లేశం,మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్‌అశోక్, దోమల సతీష్, పున్న వెంకటేశం, ఎండి.అమేర్, నాయకులు బద్దులరమేష్, ఎస్‌కె.చాంద్,మిర్యాలమల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు, ఎడ్లరామచంద్రారెడ్డి, క్యాసవీరస్వామి, బైరోజు పురుషోత్తం, నీల చెన్నకేశవులు, కన్నెబోయిన వెంకన్న, ఆనగల్లు యాదయ్య, గుండాల శంకర్, గట్టు భిక్షం, కళ్లెం స్వామి, కర్రి శీను తదితరులు ఉన్నారు.

కక్కిరేణిలో ఆసిఫ్‌నహార్ కాల్వపై ఉన్న బిడ్జిని ప్రారంభించాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఏడేండ్ల కింద రూ.1.90కోట్లతో మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఆసిఫ్‌నహార్ కాలువపై నిర్మించిన బిడ్జిని వాడుకలోకి తేకపోవడం బాధాకరమని, వెంటనే దాన్ని ప్రజలు ఉపయోగించుకునేలా ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు.మండలంలోని కక్కిరేణి గ్రామంలో మంగళవారం ఆ పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్కిరేణి గ్రామంలోని ఎన్నారం రోడ్డులో ఉన్న ఆసిఫ్‌నహార్ కాలువపై ఉన్న బిడ్జి 2017లో శంకుస్థాపన చేసిన ఏడాదిలోనే అన్ని పనులు పూర్తయిన నేటికీ బిడ్జి ప్రారంభానికి నోచుకోకపోవడంతో కంపచెట్లతో నిండిపోయి నిరూ పయోగంగా మారిందని తెలిపారు.వెంటనే ప్రభుత్వా ధికారులు స్పందించి బిడ్జిని పరిశీలన చేసి వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 15 ,16,17వతేదీలలో చౌటుప్పల్‌లో జరిగే సిపిఐ(ఎం)పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మూడోవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వేములసైదులు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, నర్సింహ, నగేష్, శివ, లింగమ్మ యాదమ్మ, రాములు, కృష్ణ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రపాలనగరం పాఠశాలలో హ్యాండ్‌వాష్ నల్లాల ధ్వంసం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలానగరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి అగాంతకులు హ్యాండ్ వాష్ నల్లాలు, పైపులను ధ్వంసం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాల ప్రహరీదూకి వచ్చిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హ్యాండ్‌వాష్ నల్లాలు, పైపులు పగలగొట్టడమే కాకుండా పాఠశాల ఆవరణ అంతా ఖాళీ మద్యం సీసాలు పగలగొట్టి చిందర వందర చేశారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై పి.మల్లయ్య పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని గ్రామాలలోని పాఠశాలల్లో ఇలాంటి అసాంఘికకార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలేది లేదని హెచ్చరించారు.



రిక్షా కార్మికుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండ కేంద్రంలో ఇటీవల శివాలయం వీధికి చెందిన రిక్షా కార్మికుడు మహమ్మద్‌జాఫర్ అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబాన్ని పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, లయన్ డాక్టర్ చింతకింది మురహరి దంపతులు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి 50 కిలోల బియ్యం, ఐదు కిలోల వంటనూనె ఇతర వస్తువులు అందజేశారు. కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

29 నుంచి సీపీఐ(ఎం) బహిరంగ సభలు



నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 29, 30, డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నడిగూడెం మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో జిల్లా మహాసభల పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. ఈనెల 29న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ జరగనుందని ఇట్టి బహిరంగ సభకు కేంద్ర నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నందున ఈ ప్రాంత రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు,ఉద్యోగులు, మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై భారీ బహిరంగం సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పిచ్చయ్య, గోపాల్, రాములు, వెంకటమ్మ, బుచ్చమ్మ, వెంకటమ్మ, అచ్చమ్మ, ఉప్పలమ్మ, వెంకటమ్మ, సంపత్ వెంకటమ్మ, రాములమ్మ, దుర్గమ్మ పాల్గొన్నారు .

మిత్రుడి జ్ఞాపకార్థంగా అన్నదానం

నవతెలంగాణ-కోదాడ టౌన్



కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానం దాతలు చిల్లంచర్ల హరికిషన్ జ్ఞాపకార్థం చిల్లంచర్ల మిత్రమండలి సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీసభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు విస్తృత ప్రచారం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 19 నుండి డిసెంబర్ 7 వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు . ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, ఎల్పిజి, రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, యువతకు ఉద్యోగాలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, డ్వాక్రా తదితర ముఖ్యమైన పథకాలపై ప్రచారానికి ఉద్దేశించి ఏర్పాటుచేసిన" ప్రజా పాలన కళా యాత్ర ప్రచార రథాన్ని మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుండి, డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రెండు మేజర్ గ్రామపంచాయతీలతో పాటు, సంబంధిత మండల కేంద్రంలో ప్రదర్శనలు ఇస్తారని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రం కవరయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23న నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్



అలేఖ్య పుంజాల బృందం ఆధ్వర్యంలో "జయ జయహే ప్రజా పాలన" ప్రజా పాలన పేరున అతిపెద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా డిసెంబర్ 4న జిల్లా కేంద్రంలో అంత దూపుల నాగరాజు ఆధ్వర్యంలో "ప్రజా ప్రభుత్వం పిలిచింది" పేరున జానపద డాన్స్, డ్రామా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ పెద్ద ఎత్తున హాజరవుతారని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామాలలో చేపట్టిన కళాజాత కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డిపిఆర్ ఓ యు .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

14 నుండి డిసెంబర్ 10 వరకు స్వచ్ఛభారత్

స్వచ్ఛ సౌచాలయ్-స్వచ్ఛ సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 14 నుండి డిసెంబర్ 10 వరకు గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ విషయమై మంగళవారం తన చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ 20 రోజుల కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ శానిటేషన్ కింద కమ్యూనిటీ టాయిలెట్ల మరమ్మతులు, పునరుద్ధరణ, వ్యక్తిగత టాయిలెట్లలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రజలకు అవగాహన కల్పించి వాటిని మరమ్మతులు చేయించుకుని వినియోగించుకు నేలా చేయడం, ఉత్తమ టాయిలెట్ వాడకం దారులను గుర్తించి సన్మానం చేయటం, ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించడం వంటివి చేయనున్నట్లు తెలిపారు.అన్ని టాయిలెట్లకు రంగులు వేయించడం, స్వచ్ఛభారత్ కార్యక్రమంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, కొత్త టాయిలెట్లను నిర్మాణాన్ని ప్రోత్సహించడం వంటివి చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,డిపిఓ మురళి,వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ డి డబ్ల్యు ఓ కృష్ణ వేణి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-కట్టంగూర్

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ మంగళవారం మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో నిర్వహించారు. మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడం విస్మరించాయన్నారు.రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయకపోగా నేడు పండించిన పంటలను కొనుగోలుచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.ప్రపంచ మార్కెట్‌లో పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు విపరీతంగా పడిపోయినా భారత దేశంలో వాటిని తగ్గించకుండా ప్రధానమంత్రి మోడీ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా చర్యలు తీసుకోవడంలేదన్నారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలన్నారు.రానున్నది ఎర్రజెండా కాలమేనని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా ఒక్కటేనన్నారు.అంతకుముందు సీనియర్ నాయకులు నంద్యాల రామిరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ మహాసభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల,జిల్లా కమిటీసభ్యులు గంజి మురళి,పీఎన్ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్,మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు యన్నసర్సిరెడ్డి మురారి మోహన్, చిలుముల రామస్వామి, ఉట్కూరుసుజాత, మాద సైదులు, కక్కిరేణి రామస్వామి,ఇటుకులసురేందర్,జాలరమేష్, కారింగుమల్లేష్, కట్టబక్కయ్య, పందులలింగయ్య,కొండూరి సత్తయ్య దండేంపల్లి శ్రీను, గర్ధ సతీష్, గడగోజు రవీంద్రాచారి, గుడుగుంట్ల రామకృష్ణ, శాఖ కార్యదర్శులు పెంజర్ల కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ జాల అంజనేయులు, సీనియర్ నాయకులు పున్న నాగయ్య గద్దపాటి ఇస్తారి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వసతులకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయం భవనంలో కావలసిన వసతులకు నిధులు కేటాయించాలని సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుకు బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు మంగళవారం ఆయన హుజూర్నగర్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జునరావు మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటేశ్వర్లు అరుణ్ కుమార్ దేశముఖ ముషం సత్యనారాయణ కోలామట్టయ్య ఎండి అజీజ్ పాషా మన్సూర్ అలీ మల్లయ్య పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట



తాజా మాజీ సర్పంచుల బకాయి బిల్లులు అధికారంలోకి వచ్చిన నెలలోపే చెల్లిస్తానని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాజా మాజీ సర్పంచులపై ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారన్నారు.వరంగల్ పర్యటన సందర్భంగా తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేయడం సబబుకాదన్నారు. వెంటనే నిధులు చెల్లించకపోతే మంత్రులను ముఖ్యమంత్రిని ఎక్కడికక్కడ గేరావ్ చేసి నిరసన వ్యక్తం చేయనున్నట్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ ధర్మేందర్‌సింగ్, నాగర్తి గోపి, మాడొత్ దేవి రాములునాయక్, చెరుకు కవితా కనకయ్య పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 23వ వార్డులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేషన్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న సర్వేను స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,మున్సిపల్ కమిషనర్ రామాంజులురెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅధికారం చేపట్టి తొమ్మిది నెలలలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తున్నారన్నారు. మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటా కుటుంబసర్వేను నిర్వహించడం అభినందనీయమన్నారు. సర్వే నిర్వహించడం వల్ల ప్రజల యొక్క ,కుటుంబం యొక్క, ఆర్థిక,సామాజిక అనేక అంశాలను ప్రభుత్వం తెలుసుకోవడం కోసం, ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు లబ్ధి పొందుతున్నారో..ఇంకా లబ్ధిపొందని వారు ఎంతమంది ఉన్నారన్నారని తెలుస్తుందన్నారు.23వ వార్డులో ఇద్దరు ఎన్యుమరేషన్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించిందన్నారు.ఇప్పటివరకు 78శాతం సర్వేను పూర్తి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇన్సరేషన్ ఆఫీసర్లు పుష్పలత మంజుల సూపర్వైజర్,మున్సిపల్ మేనేజర్ ప్రశాంతి, వార్డు కాంగ్రెస్ నాయకులు బండారు రవివర్ధన్, గోపే బాబు ,మాటూరి ఆంజనేయులు, బర్రె వెంకటయ్య, కోళ్లలక్ష్మీనారాయణ, కృష్ణవేణి, లక్ష్మీ, పద్మ, అంజలి, సుధా, భవాని, నవనీత, మంజుల పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నూతనకల్

నేడు మండల కేంద్రంతో పాటు తాళ్ళ సింగారం, దిర్శనపెల్లి ఫీడర్‌లకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రణయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఫీడర్ కింద ఉన్న చెట్లను తొలగించుట కొరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

- డాక్టర్లు అందుబాటులో ఉండాలి
- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి



వివిధ సమస్యలతో ప్రభుత్వాస్పత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించే విధంగా డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి టౌన్‌లోని ఏరియాస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సునిశితంగా పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య సదుపాయాలు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని, ఎంత మంది పేషంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు, వైద్య సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. సమయపాలన పాటించని డాక్టర్లు,సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అవుట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు.ఎమర్జెన్సీ వార్డును కలియ దిరిగారు. అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఆస్పత్రిలో పనిచేస్తున్న .ఆసుపత్రికి వచ్చిన రోగుల శాంపిల్స్‌ను ప్రైవేట్ ల్యాబ్‌కు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బెడ్ షీట్లు, పిల్లో కవర్లు పరిశుభ్రంగా లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఆవరణలో పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా లేనందున శానిటేషన్ సూపర్వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శానిటేషన్ ఏజెన్సీకి మెమో జారీ చేశారు.తీరు మారకపోతే తొలగించడం జరుగుతుందని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పేషెంట్లతో వచ్చే వారికి మౌలిక వసతులు లేవన్ని ప్రశ్నిస్తూ వారికి వెంటనే మౌలిక సదుపాయాలను కల్పించాలని డీసీహెచ్ఎస్‌ను ఆదేశించారు.వీల్ చైర్స్ లేక ఇబ్బంది పడుతున్నం అని పేషెంట్స్ తెలిపినందున వెంటనే ఎండీ టిజిఎంఐడిసికి ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే జిల్లా ఆస్పత్రికి వీల్‌చైర్స్ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్, ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ రాజరామ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఐకేపీ,పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాలు, వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో ఐకేపీ,పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాలు, సంగెంలోని ధాన్యలక్ష్మి పార్‌బాయిల్డ్ రైస్‌మిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీలు లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతుధర పొందాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.కొనుగోలుకేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో ఉన్న ధాన్యలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికపుడు అన్‌లోడ్ చేసుకోవాలని,ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందికలగకుండా మిల్లర్లు అప్పటికప్పుడే కొనుగోలు చేయాలన్నారు.మిల్లర్లు దిగుమతులలో జాప్యం లేకుండా చూడాలని రైస్‌మిలర్లకు ఆదేశించారు.ఏమైనా సమస్యలు వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

టాప్రా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టాప్రా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారి రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు మాట్లాడుతూ పెంచనర్ల సమస్యను తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతకుమారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.హెల్త్‌కార్డులపై ఈహెచ్ఎస్ క్రింద 10 లక్షల గరిష్ట పరిమితితో కంట్రిబ్యూషన్ లేకుండా కార్పోరేట్ హాస్పిటళ్లలో నాణ్యమైన వైద్యం అందించాలని, తెలంగాణా 2 వ పి ఆర్ సి రిపోర్టు తెప్పించుకుని 1-7-2023 నుండి మానిటరీ బెనిఫిట్ చెల్లించు నట్లు డీఏ మెర్జ్ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు.తెలంగాణ మొదటి పీఆర్సీ రికమండు చేసినట్లు 1-7-2018 నుండి 20 సంవత్సరాల సర్వీసుకు ఫుల్ పెన్షన్ చెల్లించాలని, పెన్షనర్లకు బకాయిలు ఏకమొత్తంలో చెల్లించాలని, ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలనారు.ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పి.శంకర్‌రెడ్డి, జిట్టా భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.బాలేశ్వర్,కోశాధికారి యమగాని బుగ్గయ్య, జిల్లా సహాధ్యక్షురాలు దుగ్యాల శకుంతల,కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, సహాధ్యక్షులు సివి, రామనర్సయ్య, జి.లక్ష్మీనారాయణ, ఎండీ జానీ మొయినుద్దీన్, సోమశేఖర్,బి.ఆంజనేయులు,కార్యవర్గసభ్యులు, జగన్మోహన్, భిక్షపతి, యాదగిరి, శ్రావణ్‌కుమార్, అంబేద్కర్, సుధాకర్‌రెడ్డి,రామచంద్రారెడ్డి, అమీర్‌అలీ పాల్గొన్నారు.

రేపు గాయనీ గాయకుల ఎంపిక కార్యక్రమం

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రముఖ ప్రజా కవి, గాయకులు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు గేయకావ్యం ఓయమ్మ నా పల్లెసీమ కోసం గాయనీ గాయకుల ఎంపిక కార్యక్రమం రేపు (గురువారం) ఉదయం 10 గంటలకు మూసీ రోడ్ గీతామందిర్ నకిరేకల్‌లో అట్టహాసంగా జరుగుతుందని కావున ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో గాయనీ గాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం అయ్యేలా అందరూ కృషి చేయగలరని సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్, గంట బిక్షపతి. కవి గాయకులు గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్. గజ్జి మంజుల. సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మ, ఆసక్తిగల వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాట్లాడారు.

జూవారి పరిశ్రమ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణం

నవతెలంగాణ-చింతలపాలెం



జూవారి పరిశ్రమ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని పరిశ్రమ మేనేజర్ జిఎన్‌బి.రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో వివిధ చోట్ల 16 లక్షల రూపాయల వ్యయంతో 400 మీటర్ల సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరపు పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో దొండపాడు గ్రామస్థులు కోరిక మేరకు ఆంజనేయ స్వామి విగ్రహం జంక్షన్ నుండి ఆర్అండ్బి వరకు 100 మీటర్లు, గ్రామంలో అంతర్గత రోడ్డున 300 మీటర్లు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో నాలుగు లక్షల యాభై వేల రూపాయల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జువారి సిమెంట్ పర్సనల్ డిపార్ట్మెంట్ మేనేజర్ పద్మ సింగ్ పాటిల్, పవర్ ప్లాంట్ హెడ్ పాపారావు, సిఎస్ఆర్ మేనేజర్ కరణం లుగేంద్ర పిళ్ళై, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, సీనియర్ నాయకులు కొండ వీరారెడ్డి, గోపిరెడ్డి పుల్లారెడ్డి, నరాల సత్యనారాయణ రెడ్డి, కలగొట్ల బాల్ రెడ్డి, కలగొట్ల రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోటిమందిని కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

- ఉండ్రుగొండ లక్ష్మి నర్సింహ్మస్వామి దేవస్థాన చైర్మెన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్




నవతెలంగాణ-సూర్యాపేట

ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ లక్ష్మి నర్సింహ్మస్వామి దేవస్థాన చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇందిర మహిళా శక్తి సభకు మంగళవారం పట్టణం నుండి నాయకులు తరలివెళుతున్న సందర్భంగా వాహనాల ముందు ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజునే మహిళలకు ఉచిత బస్సును ఏర్పాటు చేసిందని తెలిపారు. 105 కోట్ల మంది ఉచిత ప్రయాణం చేయగా 7,290 బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఉచిత సిలిండర్లను 43 లక్షల మంది ఉపయోగించుకోగా 3,500ల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేస్తే 72 వేల కోట్ల అప్పును కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు తీర్చిందన్నారు. చరిత్రలో ఎవరూ చేయలేని కుల గణనను తెలంగాణ సీఎం చేస్తున్నారని ఇది పూర్తయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, వల్గాస్ దేవేందర్, పిల్లల రమేషానాయుడు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయికి చింతలపాలెం విద్యార్థులు

నవతెలంగాణ-చింతలపాలెం



ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయికి చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని ఇన్‌చార్జీ మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 16, 17, 18 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి 68వ ఎస్‌జీఎఫ్ అండర్- 17 బాలుర, బాలికల బేస్బాల్ క్రీడా పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా బాలుర జట్టు వరంగల్ జట్టు పై 12-2 తో చక్కటి ఆట తీరును కనబరిచి తృతీయ స్థానం సాధించారని, అదేవిధంగా బాలికల జట్టు వరంగల్ జట్టుపై 16-4 తో అద్భుతమైన ఆటతీరుతో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఇరుజట్లు కూడా పతకాలు సాధించినందుకు చింతలపాలెం క్రీడాకారులను తర్ఫీదు ఇచ్చిన ఉస్మాన్ షేక్ (ఎస్‌ఏపిడి) అభినందించారు. అదేవిధంగా పతకాలు సాధించడంలో మన చింతలపాలెం పాఠశాలకు చెందిన షేక్. నాగుల్ షరీఫ్, సిహెచ్. శశి కుమార్, డి. శ్రావ్య, హెచ్. జ్ఞానశ్రీ లు ఉండటం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రస్థాయిలో తమ ఆట తీరుతో జట్టు గెలుపొందడంలో ప్రముఖ పాత్ర వహించినందుకు పాఠశాల నుండి సిహెచ్. శశి కుమార్ ను జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇతను (శశి కుమార్) డిసెంబర్ 2 నుండి 6 వరకు ఢిల్లీలో జరిగే ఎస్జిఎఫ్ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాల్సి ఉందన్నారు. రాబోయే రోజుల్లో చక్కటి శిక్షణ ఇచ్చి మొదటి స్థానాలు సాధించాలని క్రీడాకారులను, పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఉస్మాన్ షేక్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డి. నారాయణరావు, పెండెం. శ్రీనివాస్, ఎస్. సురేష్, కె. ఫాతిమా జ్యోతి, డి. నిర్మల కుమారి, కె. పద్మావతి, వై. సురేష్, ఎండి. షాహిన్ బేగం, బి. సరిత, విజయ, సిఆర్పి నాగయ్య, వెంకాయమ్మ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రారంభానికి నోచని ఆసిఫ్ నహర్ కాలువ వంతెన

- రూ.1.90 కోట్లతో నిర్మించారు.. ప్రారంభించడం మర్చిపోయారు
- ప్రజలకు ఉపయోగపడకుండానే శిథిలావస్థలోకి....

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో గ్రామం నుండి ఎన్నారం గ్రామానికి వెళ్లే రోడ్డుపై నిజాంనవాబుల కాలంలో కట్టిన పాత వంతెన ఇరుకుగా ఉండడంతో పాటు శిథిలావస్థకు చేరడంతో 2017లో నాటి పాలకులు రూ.1.90 కోట్ల నిధులు మంజూరు చేసి అదే సంవత్సరం నిర్మాణాన్ని పూర్తి చేశారు. నిర్మాణం పూర్తయిన నాటికి అది ప్రజలకు ఉపయోగంలోకి రావాలి కానీ..... ప్రారంభోత్సవం చేయకపోవడంతో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదు.

సమాధుల వల్లే...

నూతనంగా నిర్మించిన బిడ్డి (వంతెన) స్థానంలో గ్రామానికి చెందిన కొందరివి కొన్ని సమాధులు ఉండడంతోనే రోడ్డు ఉపయోగంలోకి తేవడంలో అధికారులు సాహసించడం లేదనే చర్చలు నడుస్తున్నాయి. కొత్త బిడ్జి నిర్మించడానికి స్థల పరిశీలన చేయడంలో సమాధులను గుర్తించి కూడా బిడ్జి నిర్మించడానికి ముందే ఆ సమాధుల తాలూకు వారితో చర్చించలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాత వంతెనకు ఆనుకొని కొత్త వంతెన నిర్మించి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదని, ప్రభుత్వ ధనం వృధా అయి ఉండేది కాదని కొందరు గ్రామస్తులు పేర్కొన్నారు.

గ్రామపెద్దలే పరిష్కారం చూపాలి...

ఆసిఫ్ నహర్ కాలపై నూతనంగా నిర్మించిన వంతెనను అందుబాటులోకి తేవడానికి దానికి ఏర్పడిన సమస్యను పరిష్కరించి, ప్రజలకు అందుబాటులోకి తేవడానికి గ్రామపెద్దలు ప్రజలు ఒక దగ్గర చేరి సామరస్య పూర్వకంగా చర్చిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని గ్రామ ప్రజలు తమలో తాము చర్చించుకుంటున్నారు. గ్రామప్రజల చేతిలోనే ఆ సమస్య పరిష్కారం దాగి ఉందని, వారు ఆ సమాధుల తాలూకు వారితో మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవాలని మేము ఏమి చేయాలన్న సమస్య జటిలమయ్యే అవకాశం ఉందని, చాలా



సున్నితమైన అంశమైనందున గ్రామప్రజలే సమస్యను పరిష్కరించుకోవాలని పేరుచెప్పని కొందరు అధికారులు పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన వంతెన గ్రామస్తుల, అధికారుల, ప్రజాప్రతినిధుల చొరవతో ప్రజల సౌకర్యార్థం ఉపయోగంలోకి రావాలని కోరుకుందాం.

క్రీడలతో వికలాంగులకు మనోధైర్యం

నవతెలంగాణ-సూర్యాపేట

దివ్యాంగులు ఆటలు ఆడటం ద్వారా వారిలో మానసిక ఉల్లాసం, మనోధైర్యం కలుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 3న జరిగే జిల్లా స్థాయి ప్రోగ్రాం లో బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా క్యారం బోర్డ్, చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్ లో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సిడీపీవో లు ,కార్యాలయ సిబ్బంది,దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు, నాయకులు, అపూర్వ బదిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీల్డ్‌అసిస్టెంట్ల జిల్లా జనరల్ సెక్రెటరీగా చేకూరి మల్లేశ్

నవతెలంగాణ-చిట్యాల



ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ సమావేశం ఆదివారం నల్గొండలో నిర్వహించారు.ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా జనరల్ సెక్రెటరీగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొలుగురవి, రాష్ట్ర నాయకులు నల్ల ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.మల్లేశ్ ఎంపిక పట్ల పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు వి.రాధ, జె లింగస్వామి,మర్రి రమేష్,ఆర్.స్వప్న, ఉషారాణి,ఎస్.శివ, పి.రమేష్, ఎండి.పాషా,జి.అనిత హర్షం వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టుల చరిత్ర మరువలేనిది

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మునగాల

మునగాల పరగణాలో కమ్యూనిస్టుల చరిత్ర మరువలేనిదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం సీపీఐ నాయకులు చిల్లం చర్ల హరికిషన్ సంతాపసభ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిందారి వ్యతిరేక పోరాటంలో మునగాల పరగణా ప్రజలు వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ఈ పోరాటాల్లో అనేక మంది తమ ప్రాణాలను అర్పించారని గుర్తుచేశారు. పరగణా చుట్టూ నిజాం సంస్థానం వున్నం దున నవాబుకు వ్యతిరే కంగా పరగణా ప్రజలు వీరోచితంగా ఉద్యమించారని చెప్పారు. ఆ పోరాటాల్లో మృతుడు హరి కిషన్ తం డ్రి చిల్లంచర్ల రామనాధం పాత్ర అద్వితీయమన్నారు. ఆ పోరాటా ల్లో రఘునాధం ప్రత్యక్షంగా పాల్గొన్నారని కొనియాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. మునగాల పరగ ణాలో కమ్యూనిష్టు పార్టీల బలో పేతానికి సీపీఐ(ఎం) నాయకులు కాంతారెడ్డి, సీపీఐ నాయకులు చిల్లంచర్ల రామనాధం కృషి మరువలేనిది న్నారు. పార్టీలు వేరైనా ఇద్దరు నాయకులు సమఉజ్జీగా పేదప్రజల సమస్యల కోసం ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. భూర్జువా పార్టీ విధానాల ను వ్యతిరేకిస్తూ ప్రజలను చైత న్య వంతులు చేశారని కొనియాడారు. కమ్యూనిష్టు పార్టీ అభివృద్ధికి కోసం వారిరువురూ చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. రఘునాధం కుమారుడు హరి కి షన్ చిన్న తనంలోనే మృతి చెందటం బాధాకరమన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పలు పార్టీల నాయకులు హరికిషన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మ గాని ప్రభాకర్, జిల్లా గ్రంధా లయ చైర్మన్ వంగవేటి రామారా వు, పిసిసి మెంబర్లు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి,అధికారి భా ష్ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షు లు జూలూరి శంకర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్య దర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పశ్య పద్మ, మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారా యణ, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, కాంగ్రెస్ మండ ల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రె డ్డి, తదితరులు పాల్గొన్నారు.



టాడీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించాలి

- కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కల్లుగీత కార్మికుల సంక్షేమ కోసం ఏర్పడిన టాడీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుపరచాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజాసంఘాల (ఎంవిఎన్) భవనములో జిల్లా అధ్యక్షులు ఏలుగూరి గోవిందు అధ్యక్షతన జరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సంవత్సరానికి సుమారు 550 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారని వీరిలో 180 మంది చనిపోతున్నారని తెలిపారు. అయినా బతుకు తేరువు కోసం వృత్తి ప్రమాదమైనప్పటికి చేస్తున్నారని చెప్పారు. ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని కోరారు. ప్రకృతి పానీయమైన ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కల్లుకు మార్కెట్ లేదని ప్రభుత్వాలు ప్రచారం చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం నక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్ ఏర్పాటు చేసిందని దీనిని టూరిజం శాఖ నిర్వహిస్తుందన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా నెల రోజులలోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి సొసైటీకి చెట్ల పెంచడానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవో అమలు చేయాలని లేదా కొనివ్వాలని కోరారు. టిడిపి ప్రభుత్వం హయాంలో కోటి వరాల పథకంలోఇచ్చిన 439 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు.కాగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని బిక్షం, ఉయ్యాల నగేష్, జేరిపోతుల కృష్ణ ,బట్టిపెల్లి నాగమల్లయ్య, మండవ సైదులు, అబ్బగాని కాశయ్య, దోనేటి పిచ్చయ్య, మట్టపల్లి సిద్దయ్య, బెల్లంకొండ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



షాపులను తొలగించొద్దని రోడ్డుపై నిరసన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

గత కొన్ని సంవత్సరాలుగా తమ తండ్రుల కాలం నుండి పట్టణంలోని పీర్ల చావడి సెంటర్లో ఇస్త్రీ డబ్బా బార్ బార్ షాపు డబ్బా ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నామని తమ కుటుంబజీవనాధారమైన డబ్బాలను తొలగించవద్దని ఇస్త్రీ డబ్బా యజమాని ఇందిరాల రాంబాబు బార్ బార్ షాపు యజమాని కోటేశ్వరరావు తమ డబ్బాల ముందు రోడ్లపై నిరసన తెలియజేశారు డబ్బా వెనకాల మున్సిపాలిటీస్థలం ఆక్రమించుకొని తమను ఖాళీ చేయించి తమకు జీవనాధారం లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు మున్సిపాలిటీ అధికారులు ఈరోజు డబ్బాలను తొలగించడానికి డోజర్ తీసుకురాగా డోజర్ కు అడ్డంగా పడుకొని భార్యాపిల్లలతో నిరసన తెలియజేశార తమజీవనాధారమైన డబ్బాలను తొలగించవద్దని మున్సిపాలిటీ అధికారులు వేడుకున్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు పరిస్థితి ఉద్రిక్తంగా కావడంతో పోలీసు వారు కూడా వచ్చి ఈ విషయం సామరస్యంగా పరిష్కరించుకోవాలని చెప్పి వెళ్ళిపోయారు.

హామీల అమలు కోసం గొల్ల, కురుమలు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-వలిగొండ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ గొల్ల కురుమలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు.మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్‌హాలులో జరిగిన గొర్రెల మేకల పెంపకందారులసంఘం చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాదికావొస్తున్నా గొల్ల కురుమల కుటుంబాలకు ఇస్తామన్న రూ. 2లక్షల హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా గొల్ల, కురుమలు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం పట్ల వస్తున్న అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి సదరు సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల డీడీలు రెండు సంవత్సరాలు ప్రభుత్వం దగ్గర పెట్టుకొని వెనక్కి తిరిగి ఇవ్వడాన్ని ఆక్షేపించారు. ప్రజాపాలన అంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున సమస్యలు వివరించాలని పలుమార్లు ప్రయత్నిస్తే ముఖ్యమంత్రి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అవినీతిరహిత నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ కార్యక్రమం వెంటనే చేపట్టి అమలు చేయకపోతే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు,ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెలపెంపకందారుల సహకారసంఘం డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ,ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు జక్కల మచ్చగిరి,సీనియర్ నాయకులు చేగూరి నర్సిహ్మ,తాజా మాజీ సర్పంచ్ ఉలిపె మల్లేష్,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు మల్లరాములు,నారి లింగస్వామి,చిన్నబోయిన భిక్షపతి,కునపురి స్వామి,కవిడె సురేష్,ఏనుగుల ఐలయ్య,రేగు శ్రీశైలం,రేఖ రాములు,సల్ల ఐలయ్య, దయ్యాల సత్తయ్య,కర్నేకంటి యాదయ్య,కొండే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి కొనుగోలు కేంద్రనిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని సంగెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కొనుగోలుకేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ధాన్యం దిగుమతిలో రైతులకు ఇబ్బందులకు గురి చేయొద్దని ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లు యజమానులు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మండలంలోని సంగెంలోని ధాన్యలక్ష్మి పారాబాయిల్డ్ అండ్ రైస్ ఇండస్ట్రీస్‌ను ఆయన సందర్శించి కొనుగోలుకేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలుకేంద్రం నుండి లారీలలో వచ్చిన ధాన్యం దిగుమతిని పరిశీలించి మిల్లు యజమానితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి లారీలలో వచ్చిన ధాన్యాన్ని సమయాను కూలంగా దిగుమతులు చేసుకోవాలని, నాణ్యత పేరుతో కొర్రీలు పెట్టి ధాన్యం కటింగ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని మిల్లు యజ మానికి సూచించారు.ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.



మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేద్దాం

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 23 న నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మాదిగలంత రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య , మాజీ కౌన్సిలర్ నాగరం అంజయ్య,మాజీ మున్సిపల్‌చైర్మెన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు. భువనగిరి రహదారి బంగ్లాలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్‌మాదిగ, సభ్యులు బర్రె సుదర్శన్,సిర్పంగ శివలింగం, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,నల్లకృష్ణ,గ్యాస్ చిన్న ,నాగరం శంకర్,అందేసాయి,కోళ్ల జహంగీర్, డాకురి ప్రకాష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మెందు భాస్కర్ ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని బసంతాపురం గ్రామానికి చెందిన తప్పట్ల జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెందు భాస్కర్ రెడ్డి మంగళవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెందు ఉపేందర్ రెడ్డి ,గంధ మల్ల బాలకృష్ణ, మెందు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మల్కపల్లి రమేష్, వడ్లకొండ శివ, గొల్లపల్లి వెంకటేష్, ఇంజ చింటూ తదితరులు పాల్గొన్నారు.





ట్రైకోడెర్మా వాడటం రైతులకు లాభదాయకం

నవతెలంగాణ-గరిడేపల్లి

ట్రైకోడెర్మా జీవ శిలీంద్రాన్ని రైతులు వాడటం ఎంతో లాభదాయకమని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు తెలిపారు. మంగళవారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ట్రైకోడెర్మా పై రైతులకు అవగాహన కల్పించారు. ట్రైకోడెర్మా వాడటం వల్ల 30 నుంచి 35 శాతం అధిక దిగుబడిని పొందవచ్చని, ముఖ్యంగా ఎండు తెగులు వేరు కుళ్ళు తెగులు, ఇతర శిలీంద్రాల వల్ల వచ్చే తెగుళ్లను ఇది అరికడుతుందని తెలిపారు. ట్రైకోడెర్మా తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు గీతిక, హరిని, మేఘన, హిరన్మయి, లావణ్య, కృష్ణవేణి, శ్రీ వర్ధిని, నందిని రైతులు అంజయ్య, అరవింద్,బధ్య, సైదులు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ముదిరాజ్‌లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ దొంతరబోయిన కృపాసాగర్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బత్తెపు రంగనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్‌తో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సహజ వనరులైన చెరువులపై ముదిరాజ్‌లు ఆధారపడి జీవిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. ముదిరాజ్‌లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకొని అభివృద్ధి చెందాలని సూచిం చారు. అనంతరం గ్రామ ముదిరాజ్ మహాసభ గ్రామ, యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుర్రాలరాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బత్తెపు శ్రీను ముదిరాజ్ మరో 11 మంది సభ్యులతో, అదే విధంగా యువజన కమిటీ అధ్యక్షులుగా నిమ్మల సురేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చెవ్వ శివ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా చెవ్వ మధు ముదిరాజ్ మరో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈనెల 21న నిర్వహించే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవికుమార్,శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయసన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్, నిమ్మల శేఖర్, సూరబోయినదయాకర్, కలువల లింగస్వామి, బొల్లెబోయినశేఖర్, చెవ్వనాగరాజు, ఇట్టబోయిన శంకరయ్య, మారబోయిన పరుశరాములు, చెవ్వపెద్ద వెంకటేశం, చెవ్వ లక్ష్మయ్య, బొల్లెబోయిన భిక్షం, చెవ్వ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.





బ్రాహ్మణవెల్లెంలకు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి

- బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేయండి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్‌పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో ఉన్న.బ్రాహ్మణ వెల్లెంల ఎత్తిపోతల ఉదయ సముద్రం ప్రాజెక్టును త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు . బ్రాహ్మణవెల్లెంల ఎత్తి పోతల పథకం ప్రారం భానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల వద్ద ఉన్న బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకం సిస్టర్న్,కుడి, ఎడమ డిస్ట్రిబ్యూటరీ కాలువలను పరిశీలించారు . త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ప్రారంభానికి రానున్న దృష్ట్యా ఇంజనీరింగ్, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఆమె ఎత్తిపోతల పథకం పరిసరాలను పరిశీలించారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. దీంతోపాటు పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఎకో టూరిజం ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు మధ్యలో ఉన్న దీవి పై ఏర్పాటు చేయనున్న ధ్యాన కేంద్రానికి రోప్ వే ఏర్పాటు పై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి ,ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఈ విఠల్ , శ్రీనివాస్, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు,డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ,ఏఈ నవీన్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, ఆర్ఐ తరుణ్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యను కాల్చొద్దు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు వరి కొయ్యకు నిప్పు పెట్టడం వలన పంట పోలాలకు నష్టం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. వరికొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పని సరిగా సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే వరి కొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. ఎరువుగా మారటంతో దిగుబడి పెరుగుతుంది. రైతులు గడ్డిని పొలంలో కలియదున్ని భూసారం పెంచుకోవాలని తెలియజేశారు.

విత్తన వివరాల స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

రాబోవు యాసంగి కాలానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో సరిపడా వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మంగళవారం తెలిపారు. విత్తన దుకాణ డీలర్లకు వారి వద్ద ఉన్న విత్తన వివరాలను స్టాక్ బోర్డులపై ప్రదర్శించాలని, విత్తనాలను మద్దతు ధర కంటే ఎక్కువగా అమ్మ కూడాదని, విక్రయించిన విత్తనాలకు సరైన బిల్లులు ఇవ్వవలసిందిగా ఆదేశించారు.

మునుగోడు ఎస్సై రవికి సన్మానం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఇరుగు రవిని మంగళవారం మును గోడు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐ రవిని పోలీస్ స్టేషన్‌లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్య క్రమంలో పెరు మాళ్ల ప్రమోద్ కుమార్,దాసరిసాయికుమార్,ముచ్చపోతుల శ్రీకాంత్,బెల్లపు బాలశివరాజు, పెరుమాళ్ల శ్రీరామ్‌కుమార్, పెరుమాళ్ల రాజీవ్,గాలి జీవన్‌కుమార్, అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలకు ఎంజీయూ మహిళా జట్టు ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అలగప్ప విశ్వవిద్యాలయం, తమిళనాడు కేంద్రంగా జరగనున్న అంతర విశ్వవిద్యాలయాల మహిళా కబడ్డీ పోటీలకు ఎంజీయూ మహిళ జట్టు ఎంపికలు మంగళవారం నిర్వహించారు. అయేషా, సంగీత, సోనీ, అభినయశ్రీ, శ్రీజ, శిరీష, పూజిత, హన్సిక, మౌనిక, ముత్యాలు, సుజాత, శివానీలు ఎంపికైనట్టు, వారు ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా హరీష్ కుమార్ తెలిపారు. ఈ ఎంపికల్లో ఎంజీయూ పీడీలు డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ సుధాకర్, శ్రీనివాస్, ఫ్రాన్సిస్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారిని తాకిన సూర్య కిరణాలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని కీతవారిగూడెం లో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో మంగళవారం పార్వతి అమ్మవారిని ఉదయం సూర్యకిరణాలు తాకాయి కార్తీక మాసం కావడం ఆరుద్ర నక్షత్రం రోజు చాలా శుభ పరిణామమని సూర్యచంద్రులు నేత్రాలుగా కలిగిన ఆ జగన్మాతకు సూర్యుడు తాకడం అమ్మవారు దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ పూజారి శ్రీ రాయపోలు శ్రీరామయ్య శర్మ,ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తులు విశేషగా పూజలు నిర్వహించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వినతి

నవతెలంగాణ-చిలుకూరు

తమను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కోరుతూ మండలంలోని పలువురు సీనియర్ మేట్లు మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావుకు వినతిపత్రం ఇచ్చినట్లుగా వారు స్థానిక విలేకర్లకు తెలిపారు. గత కొన్నేళ్ళుగా ఉపాధి హామీలో సీనియర్ మెట్లుగా పనిచేస్తున్నామని పనికి తగిన వేతనం రావడం లేదని తమను ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌గా చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చినట్లుగా తెలిపారు.



పేదవర్గాల ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించాలి

నవతెలంగాణ-త్రిపురారం

రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి,ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ నరేష్ కోరారు. మండల కమిటీ ఆధ్వర్యంలో త్రిపురారం మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా జొన్నలగడ్డ నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని కోరారు. ప్రజలందరికీ అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమి, 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షిరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద,మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు.కో కన్వీనర్స్ అన్నెపాక శ్రీకాంత్,బొల్లంపల్లి నాగరాజు,కార్యదర్శి బొల్లంపల్లి వెంకట్, నల్లగంటి శివ,ఎర్రం రాజశేఖర్,బోయ నరేష్ ,షేక్ రహీమ్ పాషా,కొరిమిల్లి దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు .

బుసిరెడ్డికి దేవస్థాన కమిటీ సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పులిచర్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సంప్రోక్షణ, హోమం, యజ్ఞం జరుపుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని సాధారణంగా ఆహ్వానించి మంగళవారం శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ చిరంజీవి, బీఆర్ఎస్ నాయకుడు రవి నాయక్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగిరెడ్డి కృష్ణారెడ్డి, కొంపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి గుడి చైర్మన్ రాజయ్య, సైదయ్య, పగిళ్ళ శంకర్, మహేందర్, కేశవులు, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, బిపిఆర్ వైడీఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, నితిన్,వంగాల భాస్కర్ రెడ్డి, అబ్దుల్ కరీం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'డీఏపీ ఎరువుకు ప్రత్యామ్నాయ ఎరువులను వాడాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రైతులు వరి పంటకు వాడే డీఏపీ ఎరువుకు ప్రత్యామ్నాయంగా సూటి ఎరువులైన సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, యూరియా, పొటాష్ వంటివి వాడాలని ఏడీఏ దేవ్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేలలో మొక్కలకు అందకుండా, నిరుపయోగకర రూపంలో ఉన్న భాస్వరం నిల్వలను, మొక్కలకు ఉపయోగకరంగా మార్చే పీఎస్‌బీ ద్రవ రూపంలోనూ, పొడి రూపంలోనూ లభ్యమవుతుందన్నారు. దీనిని విత్తనశుద్ధి ద్వారా, నేలలో నేరుగా సేంద్రియ ఎరువులో గాని బాగా చిలికిన పశువుల ఎరువులో గాని కలిపి చల్లుకోవచ్చన్నారు. అదేవిధంగా కాంప్లెక్స్ రూపంలో లభించే 20:20:0, 14:35:14, 10:26:26 వీటిని కూడా డీఏపీకి ప్రత్యామ్నాయంగా రైతులు ఉపయోగించుకోవచ్చన్నారు. డీలర్లు కూడా డీఏపీ గాని ఇతర ఎటువంటి ఎరువులైనా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వైభవంగా సాగుతున్న విగ్రహ ప్రతిష్ఠవేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠమహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.అందులో భాగంగా నాలుగవ రోజు దీక్ష హోమాలు, గర్తన్యాసము, రత్న న్యాసము, సాలార్చన, పంచశయ్యధివాసము, శాంతి కల్యాణ హోమం పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మా కృష్ణమూర్తి, వీర్లపాటి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్రె రామ్మూర్తి వెంకటలక్ష్మి, బ్రహ్మదేవర విశ్వనాథం అరుణ, బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి , గర్రె వెంకన్న, శ్రీనివాస్, వీర్లపాటి రాంబాబు, బ్రహ్మదేవర నరసింహారావు, వీర్లపాటి కృష్ణ, గర్రె మురళీమోహన్, బ్రహ్మదేవర రమేష్, రామకృష్ణ, పోతుగంటి రామ్మూర్తి,సోమా అశోక్, వీర్లపాటి జానయ్య పాల్గొన్నారు.

ధరణిలో జరిగిన మోసాలపై విచారణ జరపాలి

నవతెలంగాణ-నకిరేకల్

ధరణిలో జరిగిన తప్పులు, మోసాల పైన విచారణ జరపాలని రైతు కూలీ పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొమ్మకంటి కొమరయ్య డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వచ్చే నెల 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెబోయిన జానీ, గొల్లమూల సైదులు, బంటు రామలింగం, శివయ్య, వెంకటయ్య, నరేష్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ కోసం దరఖాస్తుల గడువు పొడిగింపు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల గడువును సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశాల మేరకు పొడగించినట్లు మండల తహసీల్దార్ సరోజ పావని మంగళవారం తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 30 రేషన్ డీలర్ ఖాళీలకుగాను ఈ నెల 25వ తేదీ వరకు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.పెద్దవూర మండలంలో పినవూరలో ఖాళీగా వున్న డీలర్ పోస్టు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సమగ్ర సర్వే, వరిపంట కోతలు కారణంగా దరఖాస్తు దారులకు మరోసారి గడువు పెంచామని ఈ నెల 25 వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పొడిగిస్తూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

మాజీ పాత్రికేయునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ పాత్రికేయులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చల్లబోట్ల వెంకట్రామ్ రెడ్డికి ఆరోగ్యం బాగలేదు అని తెలుసుకొని సోమవారం త్రిపురారం గ్రామ పార్టీ అనుముల వెంకట్ రెడ్డి ఆయన్ను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట సీనియర్ నాయకులు మారుతీ భారత్ రెడ్డి,అనుముల అనంత్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కసిరెడ్డి నరేష్, మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి అనుముల ప్రభాకర్ రెడ్డి ,రంగారెడ్డి, పొలగాని సైదులు గౌడ్,బోయ రవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం



ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఉన్న ఇందిరా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు చేసి, నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ళు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూముల పంచారన్నారు. గరీబీ హఠావో అనే నినాదంతో పేదలకు సంక్షేమ ఫలాలను అందించారన్నారు. ప్రధాన మంత్రి గా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు, మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, నాయకులు బచుపల్లి గంగాధర్ రావు, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, గాదగోని కొండయ్య, గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

చండూరు: భారతరత్న మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు కొరిమి ఓంకారం అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశ్,సేవాదల్ జిల్లా అధ్యక్షుడు సాగర్, ఆంజనేయులు, సాపిడి రాములు,గండు వెంకటగౌడ్,కల్లెట్ల మారయ్య, భూతరాజు దశరథ,బెల్లకొండ శేఖర్,గండూరి జనార్ధన్, పన్నాల లింగయ్య, మొహమ్మద్ గని, చొప్పరి రాజు,మాసకృష్ణ,ఐతరాజు మల్లేష్, మణిపాల్ రెడ్డి,ఇరిగిరాజు,ఇరిగి వెంకటేశం, శ్రీను,పంగ రామకృష్ణ, ఇరిగి శంకర్, పోలె యాదయ్య ఖలీల్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణ కేంద్రంలోని కనకదుర్గ గుడి సెంటర్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ రేముడాల లింగస్వామి , కోఆప్షన్ సభ్యులు పాటిమాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్‌యాదవ్,మేడిశెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: దేశానికి సుస్థిర పాలన



అందించిన ఘనత ఇందిరా గాంధీదేనని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రాజీవ్ భవన్‌లో ఆమె చిత్రపటానికి సాగర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశానికి సుస్థిర పాలన అందించి దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆమెదన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహబూబ్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ,పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, శాగం జలంధర్ రెడ్డి, గంధం రామకృష్ణ, జావిద్, నాగు నాయక్, దామచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ జగ్గారెడ్డి, కట్టబోయిన రామలింగయ్య యాదవ్, కంచుగట్ల లింగయ్య యాదవ్, నేరుకంటి నారాయణ, కందుల నరసింహ రెడ్డి, శ్రీనువాస, హరి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని మంగళవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిల్ కాలనీలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సెంటర్లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రజాపాలనకు స్ఫూర్తిదాయకమని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహిళా నాయకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ ,మంగతా నాయక్, మంద రఘువీర్ (బిన్నీ)కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి ,వగడాల నాగరాజు, ఉంగరాల శ్రీనివాస్, జంగయ్య ,బాలాజీ, సురేష్, శంకర్ , భాను , కాసిం ,కాటు క్రిష్ణ ,జనార్ధన్ ,అప్పారావు, వాసు ,యోహాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మారనేని లూడదయ్య,బిచ్చు నాయక్,ఐతపాక జంగయ్య మాజీ ఎంపీటీసీలు భీమ్లా నాయక్, వెంకటపేట బాలయ్య, ప్యాక్స్ డైరెక్టర్లు గంట మల్లేష్,బాయికడి కొండల్,గ్రామ శాఖ అధ్యక్షులు కొలుకుపల్లి శంకర్,జాల వెంకటయ్య, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, పీఏసీఎస్ ఛైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసినఉక్కు మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊరే వెంకన్న, మిట్టపల్లి కిరణ్ కుమార్, కాటేపల్లి వెంకటయ్య, కోట లక్ష్మయ్య, కిలారి మురళి యాదవ్, బొడ్డు వెంకట్, కర్నాటి మధుసూదన్ రెడ్డి, కర్నాటి అంజిరెడ్డి, కాటేపల్లి రవి,రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, రంజాన్,బొడ్డు శంకర్, కాటేపల్లి సత్తి అంజి గౌడ్, బొడ్డుపల్లి శంకర్, రావులరాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేత్రదానాలకు అంగీకారం అభినందనీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులు కొల్లి మౌనిక నేత్రాలను దానం చేయడం అభినందనీయమని డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) అన్నారు.మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కొల్లి మౌనిక (32) మృతిచెందగా మిర్యాలగూడ ప్రాంతీయ హాస్పిటల్ కు మృతదేహాన్ని తీసుకురాగా ఐ టెక్నీషియన్ బచ్చలకూర రమేష్ నేత్రదానం గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. మరణించిన తర్వాత ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే అవకాశం ఉన్నది, దహనం చేయవద్దు దానం చేయండి అనే నినాదాన్ని అందరూ ఆచరణగా తీసుకోవాలని కోరారు. నేత్రదానం అనగా నల్ల గుడ్డుపై కార్నియా పల్చగా ఉండే పొరా మాత్రమే సేకరిస్తాము 15 నిమిషాల నుండి 20 నిమిషాల లోపు సేకరించి దానికి బదులుగా గ్లాసు లాంటి ప్లాస్టిక్ క్యాప్ ని అమరుస్తామని పేర్కొన్నారు. నేత్రాలనుబి సేకరించక ముందు తరువాత ఎటువంటి మార్పు ఉండదన్నారు. కార్నియా అంధత్వంతో కంటి చూపు లేని వారిపై కనికరం చూపించాం అన్నారు. నేత్రదానానికి సహకరించినటువంటి కొల్లి మౌనిక కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

యాదగిరిపల్లిలో జెడ్పీసీఈఓ విచారణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని యాదగిరిపల్లి గ్రామంలో అక్రమ మిల్లు నిర్మాణాలు అవినీతి ఆరోపణలపై జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి మంగళవారం విచారణ జరిపారు. ఇటీవల గ్రామ శివారులో మిల్లు నిర్మాణంలో అవకతవకలకు పాల్పడ్డారని, గ్రామ పంచాయతీ ఆదాయానికి మిల్లర్లు గండికొట్టినట్లు పిర్యాదులు అందిన నేపథ్యంలో సీఈఓ విచారణ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మిల్లు నిర్మాణాలు అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ముదిరాజ్‌ల ఐక్యతను చాటాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్క ముదిరాజ్‌జెండాను ఎగురవేసి ముదిరాజ్‌ల ఐక్యతను చాటాలని ముదిరాజ్ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి అవతారపు మురళిముదిరాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో గోడపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా పట్టణంలో నిర్వహించే సమావేశానికి ముదిరాజ్‌లందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాజ్యాధికారం దిశగా ముదిరాజ్‌లు పోరాటాలు చేయాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఎ‌లోకి మార్చాలన్నారు. కార్యక్రమంలో కోల సైదులు, బంటు సైదులు, దాసరాజు జయరాజు, తవిటి సైదులు, నక్క సుదర్శన్, బంటు యాదగిరి, బంటు దుర్గయ్య, పతాని కృష్ణ, కోల నాగరాజు, బంటు లింగయ్య, శ్రవణ్, శ్రీనివాస్, వెంకట్, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల తో పాటు బీసీ, మైనార్టీల వర్గాల పేదరిక నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఇందిరాగాంధీ 107 వ జయంతి సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రం తెలంగాణ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు.అనంతరం ప్రసంగిస్తూ గిరిజనులు దళితులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆమె అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. గరీబీ హటావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు.దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకొచ్చిన దీరవనిత ఇందిరా గాంధీ అన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడుతూ ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్,జిల్లా నాయకుడు సుంకరి జనార్దన్,మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు,తహసిల్దార్ హరిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు కందుకూరి అంబేద్కర్, లక్ష్మయ్య,పత్తేపురం సుధాకర్, కౌన్సిలర్స్ కుదురుపాక శ్రీలత రాములు, పత్తేపురం సరిత నాగార్జున, గిలకత్తుల ప్రియలత రాము గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట: ప్రధానమంత్రిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ఇందిరాగాంధీ ఉగ్రవాదుల తూటాలకు బలయిపోయి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకురాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేదల సంక్షేమం కోసం ఇరవై సూత్రాల పథకం అమలు చేశారని, భూ సంస్కరణల ద్వారా జమీందారుల భూములను పేదలకు పంచారని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం చేశారని, గరిబి హఠావో అంటూ పేదల సంక్షేమం కోసం పనిచేశారని తెలిపారు. జాతీయ సమైక్యత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారని, ప్రజలకు



ఐకమత్యంతో జీవించాలనే సందేశాన్ని రాహుల్ గాంధీ అందించారని అన్నారు. దేశంలో మతపరమైన విభజన చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న నాయక్, అబ్దుల్ రహీం, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, సిరివెళ్ల శభరినాధ్, గండూరి రమేష్, ఇసార్ అహ్మద్, నాగుల వాసు,రుద్రంగి రవి, గడ్డం వెంకన్న, అన్నమయ్య రాము, ఆలేటి మాణిక్యం, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు: మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని, విగ్రహానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఇట్టి జయంతి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్‌లు మాట్లాడారు. ఆమె ఆశయాలను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నిమా నాయక్, మార్కెట్ డైరెక్టర్ బాండవత్ శ్రీను, జిల్లా నాయకులు సైదానాయక్, యాత్ నాయకులు భాస్కర్ రెడ్డి, శేషు, శ్రీకాంత్, నాగయ్య, సుబ్బు గౌడ్, కిషన్ నాయక్, పెరుమాళ్ళ రమేష్, వినోద్, కృష్ణ, అంజి గౌడ్ మరియు పాలకీడు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: భారతరత్న భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిల మల్లు యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గరీబీ హటావో నినాదాలు తెచ్చి నిరుపేదలకు ఇండ్లు భూములు పంచిన ఘనత ఇందిరా గాంధీ అని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్, పాల బిందెల శ్రీనివాస్, దగ్గుల మల్లయ్య, ఎల్లేష్ భూతం లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయురాలని దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాల్ రెడ్డి,కౌన్సిలర్లు గంధం యాదగిరి,షాబుద్దీన్, కోటిరెడ్డి,గుండెల సూర్యనారాయణ, కట్టబోయినా శ్రీనివాస్ యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, మదర్, దేగ శ్రీధర్, పాలూరి సత్యనారాయణ, సుందరి వెంకటేశ్వర్లు, కృష్ణారావు, బుడిగం నాని, బాగ్దాద్, బాజాన్, శ్రీనివాసరావు, దావల్, శోభన్ పాల్గొన్నారు

హుజూర్ నగర్ టౌన్: ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఇందిరా జయంతిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు .దేశంలో పేదరిక నిర్మూలనతో పాటు అనేక కీలక రంగాలలో ఆమె చేసిన సంస్కరణలు మరువలేని అన్నారు. అనంతరం రామారావును పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, ఎండి అజీజ్ పాషా, ఎంఏ మజీద్, సుబ్బరాజు,జక్కుల మల్లయ్య ,నర్సింగ్ వెంకటేశ్వర్లు, ముశం సత్యనారాయణ, ఎస్కె మన్సూర్ ఆలీ, రామరాజు, వీరబాబు పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలోని సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాద అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రాధాకృష్ణమూర్తి సన్నిధానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 600 మంది స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట సూర్యారెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

డిసెంబర్ 2, 3, 4వ తేదీలలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) 21వ మహాసభలను జయప్రదం చేయాలని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన కోరారు. మంగళవారం పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ బహిరంగ సభకు మహిళలు పార్టీ నాయకులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి కోడి కృష్ణ పార్టీ శాఖ సభ్యులు దాసోజు బ్రహ్మాచారి, సతీష్, అంజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నిర్మల, సుజాత పాల్గొన్నారు.

రైతులు దళారుల చేతిలో మోసపోవొద్దు

నవతెలంగాణ-చండూరు

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించినమద్దతు ధరను పొందాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అన్నారు. మంగళవారం చండూరులోని ఆ పార్టీ కార్యాలయం మాదగోని నర్సింహ భవన్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి రామలింగయ్య హాజరై మాట్లాడారు.పత్తి, వరిధాన్యం పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. డిసెంబర్ 30న నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్,దోటి వెంకన్న, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

సమీప గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కారణంగా చాణక్య సిమెంటు వారి కోసం ఈ నెల 29న ఏర్పాటు చేయనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని మండలంలోని గణేష్ పహాడ్ గ్రామస్తుడు కొర్ర లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తాను జిల్లా కలెక్టర్, జిలా కాలుష్య నియంత్రణ మండలి అధికారికి వినతి పత్రాన్ని అందజేసినట్లు సోమవారం విలేకరులకు తెలిపారు. చాణక్య సిమెంట్ నిర్మాణ సమయంలో రైతులకు మాయ మాటలు చెప్పి భూములు కొనుగోలు చేసినట్లు ఆరోపించారు. పరిశ్రమ నిర్మాణం పూర్తి అయ్యాక ఏ ఒక్క మాటను నిలబెట్టుకోలేదని చెప్పారు. స్థానిక యువత కు ఉద్యోగావకాశాలు కల్పించడంలో మొండి చెయ్యి చూపినట్లు చెప్పారు. పెద్దల బంధువులకు, ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆరోపించారు. ఇప్పుడు సున్నపురాయి ఉత్పాదన పెంపు కోసం ఈనెల 29 ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంకు ఏర్పాట్లు జరుగుతున్నందున తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

'పీఎం ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్షయోజన'పై అవగాహన

నవతెలంగాణ -పెద్దవూర

మండలం లోని పర్వేదుల గ్రామంలో మంగళవారం పీఎం ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష యోజన పథకంపై గ్రామస్తులకు మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, ఎంపీడీఓ ఉమాదేవి మంగళవారం గ్రామస్తులకు అవగాహనకల్పించారు. ఈసందర్భంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్వేదుల క్లస్టర్ గ్రామస్తులను సమన్వయం చేసుకొని గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభ ద్వారా విన్నవించిన ప్రతిపాదనలను, అంగన్వాడి స్కూలుకు సంబంధించిన వివరాలు, గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్తు, టూరిజం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, మెడికల్, జల్జీవన్ తదితర అంశాల గురించి విపులంగా చర్చించామని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్: వెంకయామ్మ, గ్రామ ఇన్చార్జ్ కొల్లు బాలకృష్ణ వార్డెన్లు సుధాకర్,ఎం శ్రీనువాస్, పంచాయతీ కార్యదర్శులు సతీష్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

23న ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-అర్వపల్లి

నవంబర్ 23న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీర పాపయ్య పిలుపునిచ్చారు. ఆయన వెంట గిద్దె రాంనర్సయ్య, గంట బిక్షపతి చుక్క రామ నరసయ్య రింగు రాంబాబు పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కల సురేందర్ అడ్వకేట్ కోశాధికారి సిరిపంగే నరసింహ అడ్వకేట్ ప్రధాన కార్యదర్శి శతకోటి వెంకన్న ఉన్నారు.

కుటుంబసర్వేతోనే మరిన్ని సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేపడుతున్నటువంటి సమగ్ర కుటుంబ సర్వే తోనే రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో చేపడుతున్నటువంటి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు ఇతర పార్టీల రాజకీయ నాయకులు సర్వేను తప్పుదోవ పట్టించేందుకు కోసం ప్రజలకు లేనిపోని తప్పుడు అపోహలు సృష్టిస్తున్నారని ప్రజలు ఎవ్వరు కూడా అలాంటి అపోహలను నమ్మవద్దని అన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చేటువంటి సర్వే అధికారులకు ప్రతి ఒక్కరూ కుటుంబానికి సంబంధించినటువంటి పూర్తి వివరాలను అధికారులకు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనిమరేటర్ గ్రామస్తులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్‌ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

టీఎస్ యుటిఎఫ్ జిల్లా 6 వ మహాసభల వాల్ పోస్టర్ ను మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరి బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎన్.జ్యోతి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 24న నార్కట్ పల్లి మండల కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలకు మండలం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, సిహెచ్.విజయలక్ష్మి, సునీత, నాగమణి, గంగభవాని, మెండుశోభ, జానకమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న డిగ్రీ కళాశాల బంద్

నవతెలంగాణ-మిర్యాలగూడ టౌన్

ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరవధిక బందుకు ప్రైవేట్ కళాశాలల సిద్ధమయ్యాయి. అందులో భాగంగానే ఈనెల 18న సెమిస్టర్ పరీక్షలను కూడా బహిష్కరిస్తున్నట్లు తేల్చిచెప్పాయి. ప్రభుత్వం రూ.2వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాల సంఘం స్పష్టంచేశాయి. కాలేజీలు బంద్‌లో పాల్గొనాలని సంఘం నాయకులు తెల్ల ధనుంజయ మిండు వెంక రెడ్డి పిలుపునిచ్చారు. ఉన్నత విద్యామండలి, వర్సిటీల అధికారులను కలిసి బంద్‌కు వెళ్తున్నట్టు తెలిపారు. ఇక మాటలు వినే పరిస్థితుల్లో లేమని, బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగుతుందని స్పష్టంచేశారు.

తెలంగాణలో ఉన్నత విద్య నిర్లక్ష్యానికి గురైందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై మంత్రులు, అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కనీసం తమకు సమయమివ్వలేదని వాపోయారు. 90శాతం కాలేజీలు 5 నెలలుగా జీతాలు ఇవ్వలేని, అద్దెలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దసరా సెలవుల తర్వాత బంద్ పాటించామని, వారంలో నిధులు విడుదల చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కాలేజీల బంద్ ప్రభావం డిగ్రీ సెమిస్టర్ పరీక్షలపై పడనుంది. డిగ్రీ 3, 5 సెమిస్టర్ పరీక్షలు ఈ వారంలో, ఓయూ పరీక్షలు నేటి నుంచి జరగాల్సి ఉంది. 21 నుంచి మహాత్మాగాంధీ, 26 నుంచి కాకతీయ, పాలమూరు వర్సిటీల పరీక్షలు ప్రారంభం కావాలి. ఈ నెలలోనే తెలంగాణ, శాతవాహన వర్సిటీల సెమిస్టర్ పరీక్షలు ఉన్నాయి. నెలాఖరు నుంచి డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు జరగాల్సి ఉంది.